ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



5

అనంతపురం

జిల్లా వార్తలు

మంగళవారం 4 మార్చి 2025

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

అనంతపురం, రాప్తాడు, శింగనమల	:9985411608
తాడిపత్రి,	: 7659062646,
గుంతకల్లు, ఉరవకొండ,	: 9985411657,
కళ్యాణదుర్గం,	:9701120019,
రాయదుర్గం,	: 9000406723,

ఏసీఎం: 9985411154

పది పరీక్షలు పకడ్బందీగా సాగాలి

డీఈఓ ప్రసాద్‌బాబు



మాట్లాడుతున్న డీఈఓ ప్రసాద్‌బాబు

అనంతపురం విద్య, మార్చి 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డీఈఓ ప్రసాద్‌బాబు.. అధికారులను ఆదేశించారు. స్థానిక ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలోని సమావేశ మందిరంలో సోమవారం 2025 టెన్త్ పరీక్షల సీఎస్‌లు, డీఓలకు ఏసీ గోవింద్‌నాయక్, డిప్యూటీ డీఈఓ శ్రీనివాసులుతో కలిసి ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. డీఈఓ మాట్లాడుతూ.. సీఎస్, డీఓలు ముందుగానే కేంద్రాలను సందర్శించి, అక్కడ అన్ని వసతులు ఉన్నాయో.. లేవో.. చూసుకోవాలన్నారు. బెంచీలు, లైటింగ్, వాష్‌రూమ్స్, తాగునీరు ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఇన్విజిలేటర్లతో సమావేశమై పరీక్షలకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఏసీ గోవింద్ నాయక్ మాట్లాడుతూ... త్వరలో జిల్లాకేంద్రానికి పదో తరగతి ప్రశ్నాపత్రాలు వస్తాయన్నారు. సీఎస్‌లు, డీఓలు ముందుగానే తమకు కేటాయించిన కేంద్రాలకు సమీపంలోని పోలీస్‌స్టేషన్లను చూసి, ప్రశ్నాపత్రాలు పెట్టే బాక్సులు ఉన్నాయో.. లేవో చూసుకోవాలన్నారు. పొరబాట్లకు తావివ్వద్దని ఆయన సూచించారు.

ఈతకు వెళ్లిన విద్యార్థి గల్లంతు



దర్శిత్ (ఫైల్)

కళ్యాణదుర్గంరూరల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపురం గ్రామంలో ఈతకు వెళ్లిన విద్యార్థి గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన మేరకు దుర్గేష్, ప్రీతి దంపతుల కుమారుడు దర్శిత్ (13) ఏడో తరగతి చదువుతున్నాడు. తన స్నేహితులతో కలిసి ఆదివారం మూడు గంటల సమయంలో గ్రామ సమీపంలో ఉన్న నీటి గుంతలోకి ఈతకు వెళ్లాడు. ముగ్గురు పిల్లలు నీటి గుంతలో దూకారు. దర్శిత్ బయటకు రాకపోవడంతో మిగిలిన ఇద్దరూ భయంతో గ్రామంలోకి వెళ్లిపోయారు. కుమారుడు ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు అన్నిచోట్లా వెతికారు. దర్శిత్ వెంట వెళ్లిన ఇద్దరు జరిగిన విషయాన్ని అతడి తల్లిదండ్రులకు సోమవారం ఉదయం తెలిపారు. దీంతో వారు గ్రామస్థులు, రూరల్ పోలీసులు, ఫైర్ సిబ్బందితో కలిసి నీటి కుంట దగ్గరికి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంకా ఎన్నాళ్లకో...?

పూర్తి కాని ప్లాట్‌ఫాంల ట్రాక్ అనుసంధానం

- రైళ్ల వేళల్లో ఆలస్యం, గూడ్సు రైళ్ల డిటెన్షన్
- గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో తొలగని సమస్యలు

గుంతకల్లు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వే స్టేషన్‌లో వివిధ ప్లాట్‌ఫాంల ట్రాక్ అనుసంధానం ఏళ్లు గడుస్తున్నా పూర్తికావడం లేదు. గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఏడు ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. అయితే రైల్వే స్టేషన్‌లో అంతర్గతంగా ప్లాట్‌ఫాంల ట్రాక్ అనుసంధానం జరగని కారణంగా రైళ్ల వేళల్లో ఆలస్యం, గూడ్సు రైళ్ల డిటెన్షన్ (నిలిపివేతకు) జరుగుతోంది. స్టేషన్‌లోని 1, 2-3 ప్లాట్‌ఫాంలను 4-5, 5-7 ప్లాట్‌ఫాంలతో అనుసంధానించలేదు. ప్లాట్‌ఫాంలన్నింటినీ అనుసంధానించి.. ఒక ప్లాట్‌ఫాంలోకి వచ్చిన రైలును అటు చెన్నై, విజయవాడ వైపునకు, ఇటు గూళ్లపాళ్యం-కల్లూరు మీదుగా బెంగళూరు వైపునకు పంపడానికి అనువుగా మార్చే ప్రతిపాదన ఉంది. దాదాపు ఐదేళ్ల కిందట ప్రతిపాదనలు తయారుచేశారు. కిందటి సంవత్సరం బడ్జెట్టులో అనుమతులు కూడా ఇచ్చి అంచనాలు తయారు చేయడానికి నిధులు విడుదల చేశారు. కానీ నిర్మాణానికి అవసరమైన నిధులు మాత్రం ఇవ్వలేదు. ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టినా ఇంతవరకూ పింక్ బుక్‌ను విడుదల చేయకపోవడంతో గుంతకల్లు రైల్వే డివిజన్‌లో చేయబోయే పనులకు ఏమాత్రం నిధులు లభించాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. అత్యంత అవసరమైన ఈ ప్లాట్‌ఫాంల అనుసంధాన కార్యక్రమం ఈ సంవత్సరమైనా పట్టాలెక్కుతుందో, లేదో తెలియని పరిస్థితి నెలకొంది.

సమస్య ఇదీ..

గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో మొదటి మూడు ప్లాట్‌ఫాంల ట్రాక్ స్టేషన్‌కు తూర్పు వైపున మిగతా నాలుగు ప్లాట్‌ఫాంల ట్రాక్‌తో అనుసంధానం జరగలేదు. ఈ కారణంగా హుబ్లీ, ముంబై వైపు నుంచి వచ్చే రైళ్లను 1, 2-3 ప్లాట్‌ఫాంలలోకి తీసుకు వస్తే.. అక్కడి నుంచి నేరుగా చెన్నై, విజయవాడ మార్గాలలోకి తీసుకెళ్లడానికి సాధ్యపడదు. గతంలో కల్లూరు-గూళ్లపాళ్యం మీదుగా వచ్చే రైళ్లను విజయవాడ వైపు నడపడానికి ఇబ్బందులు ఏర్పడేవి. కానీ ముంబై-విజయవాడ లైన్లకు బైపాస్ నిర్మించడంతో ఉపశమనం కలిగింది. కానీ ప్లాట్‌ఫాంల అనుసంధానం జరగని కారణంగా సమస్య పూర్తిగా తొలగలేదు. 1, 2-3 ప్లాట్‌ఫాంల ట్రాక్‌ను ఇతర లైన్లతో కలపకపోతే రైళ్లకు సకాలంలో ప్లాట్‌ఫాంలు ఖాళీలు లభించవు. ముంబై, హుబ్లీ వైపు నుంచి వచ్చే రైళ్లను చెన్నై, విజయవాడ వైపు పంపాలనుకుంటే మొదటి మూడు ప్లాట్‌ఫాంలు ఖాళీగా ఉన్నా కూడా వాటిలోకి తీసుకెళ్లలేరు. ఈ రైళ్లకు 4, 5, 6, 7 ప్లాట్‌ఫాంలలో ఖాళీ లేకపోతే ముందు స్టేషన్‌లోనో, ఔటర్‌లోనో నిలిపివేయవలసి ఉంటుంది. అలాగే గూడ్సు రైళ్లకు కూడా ఇదే పరిస్థితి ఏర్పడుతున్నందున పక్క స్టేషన్లలో డిటెన్షన్ చేస్తున్నారు.



శిథిలావస్థలో పాత భవనం



పాత భవనానికి ఉత్తరం వైపు నుంచి వెళ్తున్న 4-5, 6-7 ప్లాట్‌ఫాంల లైన్లు

పరిష్కారానికి అవకాశం ఇలా..

గుంతకల్లు రైల్వే స్టేషన్ పాత భవనం కారణంగా 1, 2, 3 ప్లాట్‌ఫాంల అనుసంధానానికి 70 ఏళ్లుగా ఆటంకం ఏర్పడుతూ వచ్చింది. 1, 2, 3 ప్లాట్‌ఫాంల ట్రాక్‌కు, 4, 5, 6, 7 ప్లాట్‌ఫాంల ట్రాక్‌కు మధ్యన పాత రైల్వే స్టేషన్ భవనం ఉండేది. ఏడేళ్ల కిందట స్టేషన్‌కు తూర్పున ఉన్న పాత భవనాన్ని వినియోగించడం ఆపేసి, దక్షిణం వైపున కొత్త భవనాన్ని వినియోగంలోకి తెచ్చారు. దీంతో పాత భవనాన్ని ట్విన్ లైన్ క్వార్టర్సును తొలగించి 1, 2, 3 ప్లాట్‌ఫాంల లైన్లను నిర్మించి ఇతర లైన్లకు అనుసంధానం చేసే వీలు కలిగింది. కొత్త భవనాన్ని ఏడేళ్ల కిందట ప్రారంభించినా ఇంత వరకూ పాత భవనాన్ని తొలగించలేదు. గడచిన ఏడేళ్ల కాలంలో గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ప్రయాణ రైళ్లు, సరుకు రవాణా రైళ్ల ట్రాఫిక్ గణనీయంగా పెరిగింది. రైళ్ల వేగాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో గుంతకల్లు రైల్వే స్టేషన్‌లోని అన్ని లైన్లను అనుసంధానిస్తూ బైపాస్ లైన్లను నిర్మించాల్సి ఉంది. కేవలం హుబ్లీ-ముంబై, ముంబై-విజయవాడ లైన్లను అనుసంధానిస్తూ రెండు బైపాస్ లైన్లను నిర్మించారు. ప్రస్తుతం హుబ్లీ-విజయవాడ లైన్లను కలుపుతూ ఇంకో బైపాస్ లైన్‌ను నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంకా ఇతర లైన్లకు బైపాస్ లైన్లను ఏర్పాటు చేసే విషయంగా చర్యలేవీ చేపట్టలేదు. అటువంటి పరిస్థితుల్లో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే రైల్వే స్టేషన్‌లో అంతర్గతంగా ప్లాట్‌ఫాంల లైన్లు అనుసంధానించడానికే జాగు ఏర్పడుతుండటంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రానున్న ఆర్థిక సంవత్సర బడ్జెట్ కేటాయింపులను తెలిపే పింక్ బుక్ రాకపోయినా రైల్వే స్టేషన్‌లోని లైన్ల అనుసంధానానికి సంబంధించిన పనికి నిధులు తప్పక వస్తాయని, ఆ పనులు చేపడతామని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా తెలియజేయడం గమనార్హం.



పాత రైల్వే స్టేషన్ దక్షిణ దిక్కు నుంచి వెళ్లే 1, 2-3 ప్లాట్‌ఫారాల రైల్వే లైన్లు

మరింత సూపర్‌గా..

సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో క్యాజువాలిటీకి అడుగులు

ఈనెల15లోగా ఏర్పాటుకు డీఎంఈ ఆదేశాలు

అభ్యంతరం తెలుపుతున్న ఆస్పత్రి డాక్టర్లు



సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి

అనంతపురంటౌన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో క్యాజువాలిటీ(అత్యవసరసేవలు)సేవలు అందించానికి అడుగులు పడుతున్నాయి. క్యాజువాలిటీ సేవలందించాలని ఇప్పటికే డీఎంఈ ఆదేశించారు. ఆదిశగా జిల్లా ఆస్పత్రి వైద్యాధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే ఈక్యాజువాలిటీ వ్యవహారం చిచ్చురేపుతోంది. ఎక్కడా సూపర్‌స్పెషాలిటీలలో క్యాజువాలిటీ లేదని, రెఫర్ కేసులు వస్తే వారికి మెరుగైన వైద్యంతో పాటు అరుదైన ఆపరేషన్లు చేస్తామని అక్కడి డాక్టర్లు చెబుతున్నారు. అలాకాకుండా నిరంతరం సేవలందించాలని క్యాజువాలిటీ ఏర్పాటు చేస్తే ఉన్న డాక్టర్లు, సిబ్బంది 24గంటలు పాటు ఎలా సేవలందించాలని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే డీఎంఈతోపాటు జిల్లాఆస్పత్రి వైద్యాధికారులకు చెప్పినట్లు సమాచారం. కానీ ఈనెల 15లోగా క్యాజువాలిటీ ఏర్పాటు చేసి అక్కడ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని వైద్యాధికారులు యత్నిస్తున్నారు.

● క్యాజువాలిటీకి డీఎంఈ ఆదేశాలు

నెల రోజుల కిందట డీఎంఈ వెంకటేశ్వరరావు అనంతకు వచ్చారు. అపుడు జిల్లా ఆస్పత్రి, సూపర్‌స్పెషాలిటీలను పరిశీలించారు. జిల్లా ఆస్పత్రిలో క్యాజువాలిటీలో ఎక్కువ వసతులు లేక సేవలు అందించలేక పోతున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సూపర్ స్పెషాలిటీలో సంబంధిత విభాగాల కేసులకు సేవలందించడానికి క్యాజువాలిటీ ఏర్పాటు చేయాలని సూచించి వెళ్లారు. అంతటితో ఆగకుండా ఇదే విషయంపై ఇటీవల జిల్లా ఆస్పత్రి వైద్యాధికారులతో చర్చించారు. ఈనెల15లోగా క్యాజువాలిటీ ఏర్పాటు చేయాలని సీరియస్‌గా ఆదేశించారు. దీంతో జిల్లా ఆస్పత్రి అధికారులు క్యాజువాలిటీ ఏర్పాటుపై కసరత్తు చేస్తున్నారు.

● సూపర్‌స్పెషాలిటీ డాక్టర్ల విముఖత

సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో క్యాజువాలిటీ ఏర్పాటు చేయడంపై అక్కడ పనిచేస్తున్న డాక్టర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ 8 విభాగాలు ఉన్నాయి. ఇందులో కార్డియాలజీకి ఇద్దరు డాక్టర్లు, న్యూరోసర్జన్ విభాగానికి ముగ్గురు డాక్టర్లు, యూరాలజీకి ఇద్దరు డాక్టర్లు, సీటీవీఎస్ విభాగానికి ఇద్దరు డాక్టర్లు, న్యూరాలజీకి ఒకరు, సర్జికల్ గ్యాస్ట్రోకు ఒకరు, నెఫ్రాలజీకి ఒకరు, ఎండోక్రైనాలజీకి ఒకరు చొప్పున డాక్టర్లు ఉన్నారు. మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీకి అసలు డాక్టర్లే లేరు. అన్ని విభాగాలకు కలిపి 12మంది పీజీలు ఉన్నారు. అదే జిల్లా ఆస్పత్రిలో అయితే ప్రతి విభాగానికి దాదాపు 13నుంచి 15మంది వరకు ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 150మంది వరకు పీజీలు, 150మంది వరకు హౌస్ సర్జన్లు ఉన్నారు. ఇంతమంది ఉన్నా జిల్లా ఆస్పత్రిలో క్యాజువాలిటీ నిర్వహించలేక అనేక వివాదాలు కొనసాగుతున్నాయి. అలాంటపుడు కేవలం 14మంది డాక్టర్లు ఉన్న సూపర్‌స్పెషాలిటీలో క్యాజువాలిటీని ఎలా నిర్వహించగలమని వైద్యాధికారుల వద్ద సూపర్‌స్పెషాలిటీ డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇవేవీ పట్టించుకోకుండా క్యాజువాలిటీ ఏర్పాటు చేస్తే తాము ప్రతిరోజు 24గంటలపాటు పని చేయలేమని తెగేసి చెప్పారు. అలాగే ఇప్పుడు ప్రతినెలా వందకు పైగా వివిధరకాల ఆపరేషన్లు చేస్తున్నామని, అరుదైన ఆపరేషన్లపైనా దీని ప్రభావం పడుతుందని డీఎంఈకి నేరుగా లెటర్‌రూపంలో రాసిచ్చినట్లు వైద్యవర్గాలు ద్వారా తెలిసింది.

డీఎంఈ ఆదేశాలమేరకే..

సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలోను క్యాజువాలిటీ సేవలు అందించాలని డీఎంఈ ఆదేశించారు. స్వయంగా ఆయనే పరిశీలించి వెళ్లారు. ఈనెల 15లోగా ఏర్పాటుకు మళ్లీ ఆదేశాలు పంపారు. ఆమేరకు అక్కడ క్యాజువాలిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. అక్కడ డాక్టర్ల అభిప్రాయాలను డీఎంఈకి తెలిపాం. అక్కడ డాక్టర్లను, ఇతర సిబ్బందిని ఎలా ఏర్పాటు చేయాలో ఆలోచిస్తున్నాం. దీనిపై త్వరగా ఓ స్పష్టత తీసుకురావడానికి యత్నిస్తున్నాం.

- డాక్టరు వెంకటేశ్వరరావు, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్

ఆస్తి రాయించుకుని.. గెంటేశారు..

కలెక్టర్‌తో ఓ తల్లి ఆవేదన



నారాయణమ్మ



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జేసీ ఇతర అధికారులు

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 3 (ఆంధ్ర జ్యోతి): 'అయ్యా.. నా ఇద్దరు కొడుకులు నాకు తెలీకుండా నా ఆస్తి రాయించుకున్నారు. తరువాత ఇంటి నుంచి గెంటేశారు. నాకు అన్నం పెట్టేవాళ్లు కూడా లేరు. మీరే కాపాడాలయ్యా.' అంటూ కలెక్టర్ వద్ద ఓ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. బుక్కరాయసముద్రం మండలం చెదళ్ల గ్రామానికి చెందిన నారాయణమ్మ దుస్థితి ఇది. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు ఆమె హాజరై తన దుస్థితిని కలెక్టర్ వినోద్‌కుమార్‌కు చెప్పుకున్నారు. నా పేరున ఉన్న 2.50 ఎకరాలు రాయించుకున్న కుమారులు గెంటేయడంతో అడుక్కుని తింటున్నానని వాపోయింది. తనకు న్యాయం చేయాలని వేడుకుంది. ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్.. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డీఆర్వో మలోల, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, తిప్పేనాయక్, మల్లికార్జున పాల్గొన్నారు. అర్జీదారుల్లో పలువురి సమస్యలు ఇవీ..

రీసర్వేతో భూమి కనబడకుండా చేశారు



మా కుటుంబానికి గ్రామ పరిధి సర్వే నంబరు 464-2ఏలో 20.55ఎకరాల భూమి ఉంది. గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే చేసి, ఆన్‌లైన్‌లో మా భూమి లేకుండా చేశారు. దీనిపై అప్పట్లోనే అధికారులను కలిసి పలుమార్లు విన్నవించుకున్నాం. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. మా భూమిని మాకు అప్పగించాలి.

- అనురాధ, నాగరాజు, తిరుపతయ్య, శింగంపల్లి గ్రామం, ఆత్మకూరు మండలం

బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసి.. ఆదుకోండి

2023లో దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో భాగంగా కుక్ పోస్టుకు నాతోపాటు మరో ముగ్గురు దరఖాస్తు చేసుకున్నారు. కొంత మంది బోగస్ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకున్నట్లు ఆధారాలో అధికారులకు అందజేశా. వాటిని తిరస్కరించి, నాకు న్యాయం చేయాలి. నాతోపాటు భార్య కూడా దివ్యాంగురాలే.

- ముత్యాలన్న, కరుట్లపల్లి, కూడేరు మండలం



దివ్యాంగురాలినని కూడా చూడకుండా తోసేశారు..



కడదరకుంట గ్రామ పరిధి సర్వే నంబరు 88-1లో మాకు 2.45ఎకరాల భూమి ఉంది. పొలం చుట్టూ కంచె వేసుకున్నాం. వైసీపీకి చెందిన మాజీ ఎంపీటీసీ రామచంద్ర దౌర్జన్యంగా పొలానికి వేసిన కంచెను తొలగించాడు. అడ్డుకునేందుకు వెళ్లిన నన్ను తోసేశాడు. రామచంద్ర నుంచి మాకు రక్షణ కల్పించి, మా భూమిని కాపాడాలి.

- లక్ష్మిదేవి, దివ్యాంగురాలు, కడదరకుంట గ్రామం, కూడేరు మండలం

బడ్జెట్‌తో ఉజ్వల భవిష్యత్తు : కాలవ శ్రీనివాసులు



అనంతపురం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరేలా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన జరిగిందని, ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడుతుందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. అసెంబ్లీలో సోమవారం ఆయన మాట్లాడారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. కష్టకాలంలో ఉన్నప్పుడే దేవుడు గుర్తుకు వస్తారన్నట్లుగా జగన్ పాలనలో ఈ బడ్జెట్ ద్వారా ప్రజలకు చంద్రబాబు గుర్తుకు వచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రాధాన్యమిస్తూ, వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని జనరల్ వార్డుకు తీసుకువస్తోందని అన్నారు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3.22 లక్షల కోట్ల సంపూర్ణ బడ్జెట్ ప్రజామోదం పొందిందని పత్రికలు, న్యూస్ చానళ్ల చర్చలు రుజువు చేస్తున్నాయని అన్నారు. 1995, 2014లో రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా అధికారం చేపట్టిన చంద్రబాబు, తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని అన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ విధ్వంసం సృష్టించారని, అరాచకానికి, దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. కొవిడ్ కంటే ప్రమాదకరమైన జబ్బు జగన్ పాలన రూపంలో ప్రజలకు ఎదురైందని అన్నారు. ప్రధాని మోదీ సహకారం, చంద్రబాబు నాయకత్వం, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో అందమైన రాజధాని నిర్మాణం, రాష్ట్ర భవిష్యత్తును మార్చే పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతాయని అన్నారు. రాష్ట్ర దశ, దిశను మార్చే నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తయితే దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నవ్యాంధ్రప్రదేశ్ పేరు ప్రఖ్యాతులు పొందుతుందని కాలవ అన్నారు.

ఉష్ణోగ్రతలు



గరిష్ఠం	37.0
కనిష్ఠం	22.0

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించండి : బండారు శ్రావణిశ్రీ



శింగనమల, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మంత్రి లోకేశ్‌ను కోరారు. అసెంబ్లీ సమావేశాలలో సోమవారం ఆమె మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం నాడు-నేడు పనులను సగంలో ఆపేసిందని, వాటిని పూర్తి చేసేందుకు నిధులు ఇవ్వాలని కోరారు. తన నియోజకవర్గంలో 35 పాఠశాలకు ప్రహరీలు లేవని, కొన్ని ఎప్పుడు కూలిపోతాయో తెలియనంత నాసిరకంగా నిర్మించారని అన్నారు. కేజీబీవీల ప్రహరీలు ఐదు అడుగు ఎత్తుకూడా లేవని, దీంతో ఆకతాయిలు లోపలికి ప్రవేశిస్తున్నారని, మద్యం సేవించి, అక్కడే జూదం ఆడుతున్నారని అన్నారు. పాఠశాలల ఆవరణలో పశువులు, పాములు, కుక్కల బెడద పెరిగిపోయిందని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు కూడా లేవని అన్నారు. భద్రత కోసం సీసీ కెమెరాలు, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించాలని మంత్రిని కోరారు.



ఇఫ్తార్	సెహరీ
6.29	5.18
మంగళవారం సాయంత్రం	బుధవారం ఉదయం

డీఈఓ బ్లాగ్‌లో టీచర్ల సీనియారిటీ లిస్ట్ 7

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్,
కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ఐడి : crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తులు)

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, పరిపాలనా కార్యాలయం: నం.24-బి, గాంధీనగర్, కుంబకోణం-612001 మరియు శాఖ కార్యాలయం: 1-3-2సి, SVR కాంప్లెక్స్, పెనుకొండ రోడ్డు, హిందూపూర్, అనంతపూర్ - 515201, హిందూపూర్ శాఖ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) & (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, ఋణగ్రహీతలైన నం.1) మెసర్స్ వరలక్ష్మమ్మ పవర్‌లూమ్స్, ఎస్.నం.31-1, డి.నం.1-70-2, సాయినగర్ ఎదురుగా, సోమందేపల్లి, అనంతపూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515122; నం.2) మెసర్స్ శ్రీ వెంకటేశ్వర సిల్క్ హౌస్, 1-70-2, బెంగళూరు రోడ్డు, సాయినగర్ ఎదురుగా, సోమందేపల్లి, అనంతపూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515122; నం.3) శ్రీమతి డి. వరలక్ష్మమ్మ భర్త డి. వెంకటేశులు, డి.నం.1-633, ధనలక్ష్మి రోడ్డు, సోమందేపల్లి, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ - 515122; నం.4) శ్రీ డి. వెంకటేశులు తండ్రి స్వర్గీయ డి. జుటురప్ప, డి.నం.1-633, ధనలక్ష్మి రోడ్డు, సోమందేపల్లి, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ - 515122; నం.5) శ్రీ డి. అశోక్ కుమార్, తండ్రి డి. వెంకటేశులు, డి.నం.1-633, ధనలక్ష్మి రోడ్డు, సోమందేపల్లి, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ - 515122; నం.6) శ్రీ డి. మారుతి కుమార్ తండ్రి డి. వెంకటేశులు, డి.నం.1-633, ధనలక్ష్మి రోడ్డు, సోమందేపల్లి, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ - 515122 వారికి 29.10.2024 తేదీగల డిమాండ్ ప్రకటన జారీచేశారు మరియు ప్రకటనలో తెలిపిన మొత్తం రూ.17,50,24,128/- (రూపాయలు పదిహేడు కోట్ల యాభై లక్షల ఇరవైనాలుగు వేల నూట ఇరవై ఎనిమిది మాత్రమే)తో పాటు నెలవారీ వాయిదాలతో 19.10.2024 నుండి దానిపై తదనంతర వడ్డీని సదరు ప్రకటన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరారు.

పైన తెలిపిన చట్టబద్ధమైన ప్రకటన స్వీకరణ తదుపరి కూడా సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో పైన తెలిపిన పేరుగల ఋణగ్రహీతలు విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 01 మార్చి 2025న స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా పైన తెలిపిన పేరుగల ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా పైన తెలిపిన పేరుగల ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ వ్యవహారాలైనా మొత్తం రూ.16,51,97,485/- (రూపాయలు పదహారు కోట్ల యాభైఒక్క లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల ఎనభైఐదు మాత్రమే) మరియు పూర్తి బకాయిలు చెల్లించే వరకు 26.02.2025 నుండి దానిపై వడ్డీ సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు చార్జ్‌కు లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలు కోరబడుచున్నారు.

మా బ్యాంక్‌కు తనఖాపెట్టబడిన సిరాస్తులు
షెడ్యూలు - ఎ

ఆస్తి-1: (శ్రీ డి. వెంకటేశులు తండ్రి స్వర్గీయ డి. జుటురప్పకు చెందిన ఆస్తి)

అనంతపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, సోమందేపల్లి పంచాయతీ & గ్రామం, సర్వే నం.48, 1వ వార్డు, పాత డి.నం.1/418, కొత్త డి.నం.1/632 వద్దగల ఇప్పుడు ప్రస్తుతం ఉన్న భూమి మరియు మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు, 168 చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు భవనం ఆస్తి **కొలతలు:** తూర్పు-పశ్చిమం: 10.5 గజాలు లేదా 9.60 మీటర్లు మరియు ఉత్తరం-దక్షిణం: 16 గజాలు లేదా 14.64 మీటర్లు మరియు **సరిహద్దులు:** తూర్పు: డి సి ఈశ్వరయ్య ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: దోవ అనుబంధం-1ఎ. **మొత్తం సైట్ విస్తీర్ణం:** 168 చ.గజాలు. భవనం ప్లింత్ ఏరియా: 33 x 16 అడుగులు లేదా 528 చ.అ. (తిరు బండాలు ఇల్లు)

ఆస్తి-2: (శ్రీ డి. వెంకటేశులు తండ్రి స్వర్గీయ డి. జుటురప్పకు చెందిన ఆస్తి)

హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, సోమందేపల్లి గ్రామం, సర్వే నం.31, వద్దగల ఇప్పుడు ప్రస్తుతం ఉన్న ఖాళీ భూమి మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు, మొత్తం విస్తీర్ణం ఎ.2.00 సెంట్లు లేదా 9,680 చ.గజాలు **సరిహద్దులు:** తూర్పు: వై. నారాయణప్ప భూమి, దక్షిణం: హరిజన గంగమ్మ భూమి, పశ్చిమం: పూజారి రామా నాయక్ భూమి, ఉత్తరం: హరిజన నరసింహప్ప భూమి, అనుబంధం-1ఎ. మొత్తం సైట్ విస్తీర్ణం: ఎ.2.00 సెంట్లు లేదా 9,680 చ.గజాలు. భవనం ప్లింత్ ఏరియా: యూనిట్-1 గ్రౌండ్‌ఫ్లోర్: 6,783 చ.అ; మొదటి అంతస్తు: 6,069 చ.అ; యూనిట్-2 గ్రౌండ్‌ఫ్లోర్: 6,783 చ.అ; గ్రౌండ్‌ఫ్లోర్ ఆఫీస్: 2,001 చ.అ.

ఆస్తి-3: (శ్రీమతి డి. వరలక్ష్మమ్మ భర్త డి. వెంకటేశులుకు చెందిన ఆస్తి)

హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, సోమందేపల్లి గ్రామం, సర్వే నం.45-1, డోర్ నం.1/663, ధనలక్ష్మి రోడ్డు వద్దగల భూమి మరియు ఇప్పుడు ప్రస్తుతం ఉన్న భవనం మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు, మొత్తం సైట్ విస్తీర్ణం 379.00 చ.గజాలు **కొలతలు:** ఉత్తరం-దక్షిణం: 96 అ. మరియు తూర్పు నుండి పశ్చిమం: 35 1/2 అ. మరియు **సరిహద్దులు:** తూర్పు: దారి, దక్షిణం: దారి, పశ్చిమం: ఈ ఆస్తికి మరియు డి. ఈశ్వరయ్య ఆస్తికి 3 అడుగుల వెడల్పు దారి, ఉత్తరం: డి. వెంకటేశులు ఇల్లు అనుబంధం-1ఎ. మొత్తం సైట్ విస్తీర్ణం: 3,408 చ.అ. లేదా 379 చ.గజాలు. భవనం ఇల్లు ప్లింత్ ఏరియా: గ్రౌండ్‌ఫ్లోర్: 2,320 చ.అ; మొదటి అంతస్తు (పార్కింగ్): 377 చ.అ; మొదటి అంతస్తు: 2,320 చ.అ; రెండవ అంతస్తు: 1,493.5 చ.అ.

ఆస్తి-4: (శ్రీమతి డి. వరలక్ష్మమ్మ భర్త డి. వెంకటేశులుకు చెందిన ఆస్తి)

హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, సోమందేపల్లి గ్రామం, సర్వే నం.48, ధనలక్ష్మి రోడ్డు వద్దగల భూమి మరియు ఇప్పుడు ప్రస్తుతం ఉన్న భవనం మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు, మొత్తం సైట్ విస్తీర్ణం 395.00 చ.గజాలు **కొలతలు:** ఉత్తరం నుండి దక్షిణం: 49.3 అ. లేదా 15 మీటర్లు మరియు తూర్పు నుండి పశ్చిమం: 72 అ. 22 మీటర్లు మరియు **సరిహద్దులు:** తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: జి. వెంకటస్వామి మరియు కె. అంజినప్ప ఇల్లు అనుబంధం-1ఎ. మొత్తం సైట్ విస్తీర్ణం: 395 చ.గజాలు. భవనం ప్లింత్ ఏరియా: గ్రౌండ్‌ఫ్లోర్: 240.00 మీటర్లు లేదా 2,583.36 చ.అ.

ఆస్తి-5: (శ్రీ డి. వెంకటేశులు తండ్రి స్వర్గీయ డి. జుటురప్పకు చెందిన ఆస్తి)

అనంతపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని సోమందేపల్లి గ్రామం, ధనలక్ష్మి రోడ్డు, 1వ వార్డులో ఉన్న ఆస్తి, సర్వే నం.ఎల్, విస్తీర్ణం 1.69 మొత్తంలో 42 176 చ.గజాలు **కొలతలు:** తూర్పు నుండి పశ్చిమం: 11 గజాలు లేదా 10.06 మీటర్లు మరియు ఉత్తరం-దక్షిణం: 16 గజాలు లేదా 14.64 మీటర్ల ఖాళీ ప్రదేశం **సరిహద్దులు:** తూర్పు: డి వెంకటేశులు ఇల్లు, పశ్చిమం: దోవ, ఉత్తరం: చింత లింగాలపల్లి అంజనేయులు ఇల్లు, దక్షిణం: దోవ (భూమి మరియు భవనం మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు)

ఆస్తి-6: (శ్రీ డి. అశోక్ కుమార్ తండ్రి డి. వెంకటేశులుకు చెందిన ఆస్తి)

అనంతపూర్ జిల్లా, హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని సోమందేపల్లి గ్రామం, ధనలక్ష్మి రోడ్డు, డి.నం.1/695, 1/696, 1వ వార్డులో ఉన్న ఆస్తి, సర్వే నం.ఎల్, విస్తీర్ణం 1.69 మొత్తంలో 42 192.66 చ.గజాలు **కొలతలు:** తూర్పు నుండి పశ్చిమం: 34 అ. లేదా 10.73 మీటర్లు ఉత్తరం-దక్షిణం: 51 అ. లేదా 15.55 మీటర్ల ఖాళీ ప్రదేశం మరియు అందులో నిర్మించబడిన భవనం, రాఫ్టర్స్ మరియు శ్లాబ్స్‌తో రూఫ్ కలిగిన తూర్పు వైపు ముఖం కలిగిన ద్వారం. **కొలతలు:** తూర్పు నుండి పశ్చిమం: 22 అ. లేదా 6.71 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణం: 21 అ. లేదా 6.40 మీటర్లు మరియు విస్తీర్ణం తూర్పు నుండి పశ్చిమం: 19.5 అ. లేదా 6.96 మీటర్లు; ఉత్తరం-దక్షిణం: 12.5 అ. లేదా 3.93 మీటర్లు; ఇంటి **సరిహద్దులు:** ఆర్సీసి భవనం: 1) 462 చ.అ. 2) 243.75, మొత్తం 705.75 చ.అ. (భవనం వయస్సు 17 సంవత్సరాలు), తూర్పు: రోడ్డు, పశ్చిమం: డి.వెంకటేశులు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: యాసీమ్‌సాబ్ ఇంటి ఆస్తి. పైన తెలిపిన సరిహద్దులలో డి.నం.లు 1/695 & 1/696 (భూమి మరియు భవనం మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు)

ఆస్తి-7: (శ్రీ డి. అశోక్ కుమార్ తండ్రి డి. వెంకటేశులుకు చెందిన ఆస్తి)

అనంతపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని సోమందేపల్లి గ్రామం, ధనలక్ష్మి రోడ్డు, 1వ వార్డులో ఉన్న ఆస్తి, BABU సర్వే నం.ఎల్, విస్తీర్ణం చ. గజాలు ప్రభుత్వ మెట్ట 48 ఎ.1-78 సైట్, రూ.1,400 **కొలతలు:** తూర్పు నుండి పశ్చిమం: 12 గజాలు లేదా 11.00 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 9 గజాలు లేదా 8.24 మీటర్లు అనగా 108 చ.గజాల ఖాళీ ప్రదేశం **సరిహద్దులు:** తూర్పు: యాసిన్‌సాబ్ ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: డి. వెంకటేశులు ఇల్లు, దక్షిణం: రోడ్డు ఆస్తి (భూమి మరియు భవనం మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు) అనుబంధం-ఎ. మొత్తం సైట్ విస్తీర్ణం: 108 చ.గజాలు, బిల్డింగ్ ప్లింత్ ఏరియా: గ్రౌండ్‌ఫ్లోర్: 650 చ.అ.

ప్రదేశం: హిందూపూర్, తేది: 01.03.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు - 612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం: 0435-2402322, ఫ్యాక్స్: 0435-2431746, వెబ్‌సైట్: www.cityunionbank.com

ఆగండి.. నేనూ వస్తా..!

గుండెపోటుతో భర్త మృతి.. వెంటనే ఉరి వేసుకున్న భార్య

హిందూపురం మండలం కొటిపిలో విషాద ఘటన



దంపతుల మృతితో విలపిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

హిందూపురం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): 'ఆయన ఉన్నంతవరకే నేను..! ఆయన చనిపోతే.. గంటలోగా నేనూ చనిపోతా..' అని తరచూ బంధుమిత్రులతో చెప్పుకునే భాగ్యమ్మ(54).. అన్నంతపనీ చేశారు. భర్త తిమ్మారెడ్డి(62) గుండెపోటుతో మృతిచెందడంతో.. బాధ భరించలేక ఆమె ఇంటి వెనుక ఉన్న చింతచెట్టుకు ఉరి వేసుకున్నారు. ఈ విషాద ఘటన శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలం కొటిపి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వ్యవసాయం చేసుకునే తిమ్మారెడ్డికి గుండె సంబంధిత వ్యాధి ఉన్నింది. దీంతో 15 రోజుల క్రితం వరకూ బెంగళూరులో చికిత్స పొందారు. ఇంటికి తిరిగి వచ్చాక ఎప్పటిలాగే పనులు చేసేవారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం పొలానికి వెళ్లి పశువులకు గడ్డి కోసుకుని ఇంటికి వచ్చారు. కాళ్లు చేతులు కడుక్కుంటూ కుప్పకూలిపోయారు. ఇది చూసిన భార్య భాగ్యమ్మ, కోడలు కేకలు వేయడంతో ఇరుగూపొరుగు వచ్చి సాయం పట్టారు. 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి పరీక్షించి, తిమ్మారెడ్డి మృతిచెందాడని తెలిపారు. దీంతో బోరున విలపిస్తూ భాగ్యమ్మ ఇంట్లోకి వెళ్లిపోయారు. కాసేపటికి వెళ్లి చూస్తే ఆమె కనిపించలేదు. వెనుక తలుపు తెరిచి ఉండటంతో అటు వెళ్లి చూశారు. అప్పటికే ఆమె చింతచెట్టుకు ఉరి వేసుకుని కనిపించారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కిందకు దించేలోగా మృతిచెందారు. దంపతుల మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది. ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, ఆయన చనిపోతే గంటలోగా తానూ చనిపోతానని చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. అన్నతంపని చేస్తుందని ఊహించలేదని కంటతడి పెట్టుకున్నారు. హిందూపురం అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మునిప్రతాప్ గ్రామాన్ని సందర్శించారు. తిమ్మారెడ్డి కుమారుడు నవీన్ కుమార్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో మరో ఆరుగురు..



శివమ్మ(ఫైల్)

● రాయదుర్గం శాంతినగర్‌కు చెందిన నాగళ్లి శివమ్మ(70) అనారోగ్యంతో బాధపడుతుండేవారు. వ్యాధి నయం కాకపోవడంతో సోమవారం తెల్లవారుజామున ఒంటిపై రసాయనం పోసుకుని నిప్పంటించుకున్నారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, సీఐ జయనాయక్ వెళ్లి పరిశీలించారు. శివమ్మకు నలుగురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. భర్త ఇదివరకే మృతి చెందాడు. చిన్న కుమారుడు ఉమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

● రాయదుర్గం పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీకి చెందిన శ్రీనివాసులు(30) ఉరి వేసుకున్నాడు. శ్రీనివాసులు బళ్లారిలోని మోకా వద్ద, కలకుట్టనల్లి వద్ద భార్య కవితతో కలిసి బేల్దారీ పని చేస్తూ జీవనాన్ని సాగించేవాడు. పదిరోజుల కిందట రాయదుర్గానికి వచ్చాడు. ఇంట్లో దుర్వాసన వస్తుండటాన్ని సోమవారం సాయంత్రం గమనించిన స్థానికులు, లోపలికి వెళ్లి చూడగా ఉరికి వేలాడుతున్న మృతదేహం కనిపించింది. కుటుంబ కలహాలతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.



త్రివేణి (ఫైల్)

● గుమ్మఘట్ట మండలం గోనబావి గ్రామానికి చెందిన త్రివేణి(17) కడుపునొప్పి తాళలేక సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఈ మేరకు తల్లిదండ్రులు వడ్డే శివమ్మ, ఈరన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



అంకిత (ఫైల్)

● కుందుర్పికి చెందిన అంకిత(26) ఉరివేసుకున్నారు. ఆమె కొన్నేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్నారు. భర్త నాగరాజు, కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లగానే ఇంట్లోనే పైకప్పునకు చీరతో ఉరి వేసుకున్నారు. వారు తిరిగొచ్చేలోగా ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



శాంతమ్మ(ఫైల్)

● తనకల్లు మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన శాంతమ్మ(30) ఉరి వేసుకున్నారు. కర్ణాటకలోని రామ్‌పురానికి చెందిన శాంతమ్మకు 15 ఏళ్ల కిందట పెద్దపల్లికి చెందిన వెంకటేష్‌తో వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. చిన్నారులు అదే గ్రామంలోని తమ అవ్వకు ఆదివారం వద్దకు వెళ్లారు. రాత్రి పొద్దుపోయిన తరువాత భర్త బయటకు వెళ్లారు. ఆ తరువాత తలుపు మూసి, గడియ వేసుకుని శాంతమ్మ చీరతో ఉరి వేసుకున్నారు. ఇంతవరకూ ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

● అనంతపురంలోని విద్యారణ్యనగర్‌కు చెందిన అరుణ(44) మానసిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. తన ఇంట్లోనే ఆదివారం ఆమె విషం తాగారు. సోదరుడు శ్రీనివాసులు ఆలస్యంగా గమనించి, చికిత్స నిమిత్తం బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. అనంతపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైళ్ల స్టాపింగ్ రద్దు

గుంతకల్లు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): బెంగళూరు ఈస్ట్ రైల్వే స్టేషన్‌లో 3, 4 లైన్ల పనుల కారణంగా గుంతకల్లు రైల్వే డివిజన్ గుండా వెళ్లే పలు రైళ్లకు ఆ స్టేషన్‌లో స్టాపింగ్‌ను తొలగించినట్లు రైల్వే అధికారులు సోమవారం తెలిపారు. కాచిగూడ-మైసూరు (12785) ఎక్స్‌ప్రెస్ రైలు, బెంగళూరు-ధర్మవరం (06595), ముంబై-బెంగళూరు (11301), ముంబై-కోయంబత్తూరు (11013), భువనేశ్వర్-బెంగళూరు (18463), దర్భంగ-మైసూరు (12577) అప్ అండ్ డౌన్ రైళ్లకు ఈ నెల 13 నుంచి నిరవధికంగా బెంగళూరు ఈస్ట్ రైల్వే స్టేషన్‌లో స్టాపింగ్‌ను తొలగించినట్లు తెలిపారు.

● మక్కాజిపల్లి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ప్రయాణికుల వసతికి సంబంధించిన పనుల కారణంగా ఆ స్టేషన్‌లో గుంతకల్లు-హిందూపురం-గుంతకల్లు ప్యాసింజరు (77213/14) రైళ్ల స్టాపింగ్‌ను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నెల 15 వరకూ మక్కాజిపల్లి స్టేషన్‌లో హిందూపురం ప్యాసింజరును నిలపరని తెలిపారు.

ఆంధ్రజ్యోతి
ద్వారా మిమ్ములను అభిమానించే వారికి శ్రేయోభిలాషులకు, మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేయండి.
Advertisements
జన్మదిన వేడుకలు | వివాహ శుభాకాంక్షలు
విదేశీయాన శుభాకాంక్షలు | స్వదేశాగమన శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు | మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి
యాడ్స్ డిపార్ట్‌మెంట్ : 99854 11165, 99854 11179, 9900167475,
ప్రతి ప్రకటనలపై GST 5% వర్తించబడును.
అనంతపురం : 99854 10956, 99854 01208, 99854 01251, 99854 03749, 77804 27767
గుంతకల్లు : 89195 18075,
హిందూపురం : 97036 18698,
లేదా మీ సమీప ఆంధ్రజ్యోతి ఏజెంట్‌ను సంప్రదించండి.

చట్టంతో చెక్..!

టీచర్ల బదిలీకి చట్టం తెస్తున్న కూటమి సర్కారు

- కసరత్తు ముమ్మరం చేసిన విద్యాశాఖ
- ఆన్‌లైన్‌లో సీనియారిటీ జాబితా
- 7 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్రమాలకు చెక్ పడే అవకాశం

ఉమ్మడి జిల్లాలో టీచర్ల లెక్క ఇదీ..

సెకండరీ గ్రేడ్ టీచర్లు	7,307
స్కూల్ అసిస్టెంట్లు	6,849
లాంగ్వేజ్ పండిట్లు	117
ప్రైమరీ హెచ్ఎంలు	340
గ్రేడ్-2 హెచ్ఎంలు	386
పీఈటీలు	60
మొత్తం టీచర్లు	15,059



సీనియారిటీపై కసరత్తు చేస్తున్న ఉమ్మడి జిల్లా విద్యాశాఖాధికారులు (ఫైల్)

అనంతపురం విద్య, మార్చి 3(ఆంధ్రజ్యోతి): బదిలీల ముందురోజు వరకూ సీనియర్‌గా ఉన్న టీచర్... ఉన్నఫలంగా జూనియర్‌గా మారిపోతాడు. అర్హులైన టీచర్లకు దగ్గరి ప్లేస్‌లు దొరకవు. ఎప్పుడు పడితే అప్పుడు బదిలీల ఉత్తర్వులు. షెడ్యూల్ మేరకు బదిలీలు జరుగుతాయన్న నమ్మకం కూడా ఉండదు. విద్యా సంవత్సరం మధ్యలోనో, ఆఖర్లోనో ఉన్నఫలంగా బదిలీలు చేస్తారు. కోర్టు కేసుల వల్ల ఒక్కో జిల్లాలో ఒక్కోలా ప్రమోషన్లు సాగుతాయి. కొన్ని ఆగిపోతాయి కూడా. ఇవీ ఇప్పటి వరకూ విద్యాశాఖలో టీచర్ల బదిలీలు, ప్రమోషన్లల్లో సాగుతున్న వైపరీత్యాలు. ఇలాంటి వాటికి చెక్ పడనుంది. కూటమి ప్రభుత్వం టీచర్ల బదిలీల కోసం ఏకంగా కొత్త చట్టం తెస్తోంది. ఏపీ రాష్ట్ర టీచర్ల బదిలీల నియంత్రణ చట్టం-2015 అమలులోకి తెచ్చేందుకు కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే బదిలీల డ్రాఫ్ట్ విడుదల చేసింది. ఈనెల 7వ తేదీ వరకూ టీచర్ల నుంచి విద్యాశాఖ అభ్యంతరాలు స్వీకరించనుంది. ఈ చట్టానికి ముందు టీచర్ల సీనియారిటీ జాబితాల్లోని లోపాలను విద్యాశాఖ సరిచేస్తోంది. ఉమ్మడి జిల్లాలో 15,059 మంది టీచర్లు ఉన్నారు. వారి సీనియారిటీ జాబితాను కూడా ప్రకటించారు.

అన్ని డీఎస్సీల లెక్కలు తేలుస్తూ...

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లకు సీనియారిటీ జాబితా ముఖ్యం. గతంలో చాలా మంది టీచర్లు తాత్కాలిక అవసరాల కోసం, బదిలీలు, ప్రమోషన్లలో లబ్ధి పొందేందుకు వ్యక్తిగత సమాచారాన్ని సైతం అడ్డగోలుగా, ఇష్టారాజ్యంగా నమోదు చేసుకున్నారు. కొందరు తాము అపాయింట్ అయిన డీఎస్సీ, నియామక తేదీలు, స్కూల్ మేనేజ్‌మెంట్ వివరాలను టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (టిస్)లో సైతం తప్పుగా పొందుపరిచారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం టీచర్ల సీనియారిటీ జాబితాను పూర్తిగా క్రమబద్ధీకరిస్తోంది. నెల రోజులుగా ఉమ్మడి జిల్లా విద్యాశాఖ, ఐటీ సెల్ అధికారులు దీనిపై కరసరత్తు చేస్తున్నారు. డీఎస్సీలు 1982, 1984, 1989, 1994 నుంచి 1988 వరకూ, 2000, 2002 నుంచి 2004 వరకూ, 2006, 2008, 2012, 2014, 2018 టీచర్ల వివరాలు సేకరించి, సీనియారిటీ జాబితా సిద్ధం చేశారు.

అనేక సమస్యలకు పరిష్కారం

ప్రత్యేక చట్టం తేవడంతో త్వరలో చేపట్టనున్న టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల సమయంలో తలెత్తే అనేక సమస్యలకు చెక్‌పడే అవకాశం ఉంది. ఇప్పటికే ఏపీ రాష్ట్ర టీచర్ల బదిలీల నియంత్రణ చట్టం-2015 డ్రాఫ్ట్‌ను విడుదల చేశారు. ఈనెల 7 వరకూ టీచర్ల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తామని విద్యాశాఖ ప్రకటించింది. అభ్యంతరాల స్వీకరణ, వాటి సవరణ తర్వాత ఈ చట్టం క్షేత్రస్థాయిల్లో అమల్లోకి వస్తే... టీచర్ల చాలా సమస్యలకు తెరపడే అవకాశం ఉంది. జూన్ 1 నుంచి మే 31లోగా విద్యా ఏడాదిగా తీసుకుంటామని ప్రకటించారు. గతంలో విద్యా ఏడాది మధ్యలో, ఎప్పుడు పడితే అప్పుడే బదిలీలు చేసేవారు. ఈ చట్టం చేస్తే.. వేసవి సెలవుల్లోనే నిర్వహించి విద్యా ఏడాదిలో ఎలాంటి డిస్టబెన్స్ లేకుండా చూస్తామని విద్యాశాఖ చెబుతోంది. సీనియారిటీ జాబితాలు గతంలో ఎవరికి తోచినవి వారివి అన్నట్లుగా ఉండేది. ఎప్పుడు బదిలీలు, ప్రమోషన్లు అవసరమైతే... అప్పుడన్నట్లుగా సీనియారిటీ చూపించే వారన్న విమర్శలూ ఉన్నాయి. ఇప్పుడు విద్యాశాఖ తీసుకున్న నిర్ణయం వల్ల... భవిష్యత్తులో ఎలాంటి సీనియారిటీ జాబితా సమస్య లేకుండా శాశ్వతంగా ఉండే లా దాన్ని సిద్ధం చేస్తున్నారు. దీంతో మెజార్టీ వర్గాలకు న్యాయం చేకూరే అవకాశాలున్నాయి. ప్రిఫరెన్షియల్ కేటగిరీ, బోగస్ దివ్యాంగ సర్టిఫికెట్లు పెట్టి లబ్ధిపొందాలనుకునే వారికి కూడా చెక్ పెట్టేలా చట్టంలో కొత్త నిబంధనలు తీసుకువచ్చేందుకు విద్యాశాఖ సిద్ధమైంది. రెండేళ్లు, మూడేళ్లకు బదిలీలు చేపట్టేవారు. ఇక పై ఏటా నిర్వహిస్తామంటుండటం శుభపరిణామం. దీనిపై మెజార్టీ టీచర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మాత్రం లోపాలున్నాయని చెబుతున్నారు. తమ అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని, సవరించాలని కోరుతున్నారు.

బోధనేతర పనుల నుంచి మినహాయింపు మంచి నిర్ణయం



లాంగ్ స్టాండింగ్ ప్రధానోపాధ్యాయులకు 4 ఏళ్లు, టీచర్లకు 6 ఏళ్ల నిబంధన పెట్టాలి. సర్వీస్ పాయింట్ ఏడాదికి 1 ఇస్తుండటంతోదానికి సీలింగ్ పెట్టాలి. కేటగిరీ 1లో పనిచేసే టీచర్లకు మళ్లీ అదే కేటగిరీ కాకుండా 2గానీ, 3గానీ కేటాయించాలి. దీర్ఘకాలిక వ్యాధులు, వైకల్యంతో బాధపడే టీచర్లను మాత్రమే ప్రిఫరెన్షియల్ టీచర్లుగా పరిగణించాలి. టీచర్లకు ఎన్నికలు, జనాభా లెక్కలు, విపత్తు సమయాల్లో సహాయక చర్యలు, బోధనేతర పనుల నుంచి మినహాయింపు ఇవ్వడం మంచి నిర్ణయం. వీటిని పకడ్బందీగా అమలు చేయాలి.

- జయరాంనాయక్, ఎన్టీఏ జిల్లా అధ్యక్షుడు

శుభ పరిణామం



టీచర్ల బదిలీ కోసం ప్రత్యేకంగా చట్టం తేనుండటం చారిత్రాత్మక శుభపరిణామం. బదిలీలకు విద్యా ఏడాదిని ప్రామాణికంగా తీసుకోవడం చాలా మంచిది. చట్టం పకడ్బందీగా అమలైతే.. సిఫార్సు బదిలీలు ఆగి... సామాన్య టీచర్లకు న్యాయం చేకూరుతుంది. హెచ్ఎంలకు 5 ఏళ్లు తప్పనిసరి బదిలీ చేసినపుడు, టీచర్లకు సైతం 8 ఏళ్లు కాకుండా ఐదేళ్ల నిబంధన తేవాలి. పనితీరుకు పాయి ంట్లు పెడితే... దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రతి టీచర్ 1, 2, 3 కేటగిరీల్లో పనిచేసేలా చూస్తే... మెజార్టీ వారికి న్యాయం జరుగుతుందని భావిస్తున్నా.

- ఆదిశేషయ్య, ఎస్ఎల్‌టీఏ, జిల్లా అధ్యక్షుడు

9 నెలల కండీషన్ సవరిస్తే మేలు



విద్యా ఏడాదిని పరిగణనలోకి తీసుకునేటపుడు 9 నెలల సర్వీసు కాకుండా, మొత్తం ఏడాదిని తీసుకోవాలి. 9 నెలల కండీషన్ తొలగించాలి. కేడర్‌తో సంబంధం లేకుండా మొత్తం సర్వీసును తీసుకోవాలి. ఖాళీలను బ్లాక్ చేసే విధానాన్ని సవరించాలి. కేటగిరీ 3, 4ల్లో ఉన్న స్కూళ్లలో బ్లాక్ చేస్తే... దీని వల్ల అలాంటి స్కూళ్లకు టీచర్లు లేకుండా పోయే ప్రమాదం ఉంది. డ్రాఫ్ట్‌లో ఏడాదికి ఒకసారే బదిలీలు అనే అంశంపై స్పష్టత ఇవ్వాలి.

- విష్ణువర్ధన్‌రెడ్డి, పీఆర్టీయూ, రాష్ట్ర నాయకుడు

రిటైర్ కాబోయే టీచర్లకు మినహాయింపు



టీచర్ల బదిలీలకు శాశ్వత చట్టం తీసుకొస్తుండటం శుభపరిణామం. దీనిని ఏపీటీఎఫ్ స్వాగతిస్తోంది. టీచర్ల నుంచే నేరుగా అభ్యంతరాలు స్వీరిస్తుండటం ఆనందంగా ఉంది. టీచర్ల ప్రిఫరెన్షియల్ కేటగిరీకి సంబంధించి 80 శాతం, 70 శాతం పైన రెండు స్లాబులుగా ఇవ్వడంపై స్పష్టత ఇవ్వాలి. రిటైర్ కాబోయే టీచర్లకు రెండేళ్ల మినహాయింపు మే 31వ తేదీ కటాఫ్ డేట్ కాకుండా అకడమిక్ ఇయర్‌ను తీసుకోవాలి.

- శ్రీనివాస్‌నాయక్, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

సెలవుల్లోనే బదిలీలు మంచి నిర్ణయం



ఏపీ టీచర్ల బదిలీల చట్టం-2025ను స్వాగతిస్తున్నాం. వేసవి సెలవుల్లోనే బదిలీలు, ఉద్యోగోన్నతులు పూర్తి చేయడంతో బోధనకు ఇబ్బంది ఉండదు. పైగా ఏటా చేపట్టనుండటంతో టీచర్లకు న్యాయం జరుగుతుంది. సీనియర్ టీచర్లకు గతంలో ఏడాదికి 0.5 పాయింట్లు ఇస్తే... ఇప్పుడు ఒక పాయింట్ ఇస్తామంటున్నారు. ఇది మంచి నిర్ణయం. ఈ క్రమంలో జూనియర్ టీచర్లు నష్టపోకుండా చూడాలి.

- రామాంజనేయులు, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

నా బిడ్డలెక్కడమ్మా..!



మార్చురీ వద్ద గుమికూడిన మృతుల బంధువులు, కుటుంబ సభ్యులు

గుండె పగిలిన అమ్మ..!

ముగ్గురు కుమార్తెల మృతితో తల్లడిల్లిన తల్లి గుండె

ఆస్పత్రి మార్చురీ వద్ద కన్నీటి పర్యంతం



ఏడుస్తున్న తల్లి పార్వతమ్మ

కష్టాలన్నీ భరిస్తూ..
బిడ్డలకు సుఖాలు పంచింది..
కన్నీళ్లను దిగమింగుకుంటూ..
వారికి ఆనందభాష్పాలు చూపింది..
నాన్నలేని లోటు కనిపించకుండా..
అన్నీ తానై..
నలుగురు బిడ్డలకు పెద్దదిక్కై..
కంటికి రెప్పలా కాపాడుకుంటోంది..
నిరుపేదరాలైనా..
కుమార్తెకు కాన్పు చేసి..
పురుడు పోసి..
దుస్తులు పెట్టింది..
ఇంటికొచ్చిన ముగ్గురు బిడ్డలను చూసి..
మురిసిపోయింది..
అత్తారింటికి సాగనంపింది..
అందరూ కలిసి మెలిసి వెళ్తుంటే..
సంబరపడిపోయింది..
ఇంతకన్నా.. తల్లిగా ఏం కావాలనుకుంది..
ఇంతలోనే పిడుగులాంటి సమాచారం..
రోడ్డు ప్రమాదం రూపంలో
బిడ్డలను మృత్యువు కబళించింది..
అమ్మ ప్రాణం పోయినట్లయింది..
తల్లి గుండె బద్దలైంది..
కన్నీటిధార ఉబికొచ్చింది..
ఎంత పనిచేశావు దేవుడా.. అంటూ..
గుండెలు బాదుకుంటూ రోదించింది..
'నా బిడ్డలెక్కడమ్మా..' అంటూ
కన్నీరుమున్నీరుగా విలపించింది..

కూడేరు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కుమార్తెలు మరణించడంతో ఆ తల్లి గుండె తల్లడిల్లింది. గుండెలు బాదుకుంటూ రోదించింది. కూడేరు మండలం కమ్మూరు గ్రామ సమీపాన ఆదివారం ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో మృతిచెందిన అక్కాచెల్లెళ్లు యోగేశ్వరమ్మ, నీలావతి, సరస్వతి, ఆమె కుమార్తె మూడు నెలల విద్యశ్రీ మరణించిన విషయం విదితమే. వారి మృతదేహాలకు అనంతపురం సర్వజనాస్పత్రిలో పోస్టుమార్టం చేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు పెద్దఎత్తున మార్చురీ వద్దకు చేరుకున్నారు. ముగ్గురు కుమార్తెలు మరణించడంతో వారి తల్లి పార్వతమ్మ కన్నీరుమున్నీరుగా విలపించింది. 'దేవుడా... ఎంతపని చేసినావు' అంటూ ఆ తల్లి.. తన బిడ్డల మృతదేహాలను చూసి రోదించిన తీరు అందరినీ కలచివేసింది. కనిపించిన బంధువులు, కుటుంబ సభ్యులతో కన్నీరు మున్నీరుగా ఏడ్వసాగింది.

గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామానికి చెందిన బసవరాజు, పార్వతమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు నీలావతి, పుష్పవతి, యోగేశ్వరమ్మ, సరస్వతి సంతానం. బసవరాజు అనారోగ్యంతో ఆరేడేళ్ల క్రితం మరణించాడు. అప్పట్నుంచీ పార్వతమ్మ అన్నీ తానై బిడ్డల బాగోగులు చూస్తోండేది. కుమార్తెలు అందరికీ వివాహాలయ్యాయి. పార్వతమ్మ చిన్న కుమార్తె సరస్వతికి కాన్పు చేయించింది. మనవరాలు విద్యశ్రీ పుట్టింది. ఆ పాపకు మూడు నెలలు. దీంతో సరస్వతికి పురుడు పోసింది పార్వతమ్మ. కార్యక్రమానికి ఆమె కుమార్తెలు నీలావతి, యోగేశ్వరమ్మ కూడా వచ్చారు. అందరూ ఆనందంగా గడిపారు. ఆదివారం సరస్వతి అత్తగారింటికి బయల్దేరింది. ఆమెతోపాటు యోగేశ్వరమ్మ సైతం పుట్టింటికి బయల్దేరింది. ఆమె వెంట రెండేళ్ల కుమార్తె జ్ఞానేశ్వరి కూడా ఉంది. వారిరువురిని వదిలి పెట్టి రావడానికి నీలావతి కూడా బయల్దేరింది. ఆమె వెంట కుమారుడు అచ్యుత్‌ప్రసాద్ ఉన్నాడు. ముగ్గురు కుమార్తెలు, వారి పిల్లలు ఒకే ఆటోలో మర్తాడు నుంచి సరస్వతి అత్తగారి ఊరైన ఉరవకొండ మండలం రాయంపల్లికి బయల్దేరారు. వారందరినీ తల్లి ఆనందంగా సాగనంపింది. కబుర్లు చెప్పుకుంటూ వెళ్తున్న అక్కాచెల్లెళ్లను కారు రూపంలో మృత్యువు కబళించింది. కమ్మూరు వద్ద వారు వెళ్తున్న ఆటోకి ఎదురుగా కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జయింది. సరస్వతి అక్కడికక్కడే మరణించింది. ఆమె మూడు నెలల కుమార్తె విద్య శ్రీ, అక్కలు యోగేశ్వరమ్మ, నీలావతి అనంతపురం ఆస్పత్రిలో మరణించారు. వారి పిల్లలు అచ్యుత్‌కుమార్, జ్ఞానేశ్వరి తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతున్నారు. ముగ్గురు కుమార్తెలు, మనవరాలు మృతదేహాలను చూసి పార్వతమ్మ గుండెలవిసేలా రోదించింది. బిడ్డలు మరణించడం, వారి ఇద్దరు పిల్లలు ఆస్పత్రి పాలవడంతో ఆ పేదరాలి ఇంట అంతులేని శోకం అలుముకుంది. 'నా బిడ్డలెక్కడమ్మా.. అంటూ' కన్నీరుమున్నీరుగా విలపించింది. ఆ తల్లి ఆమె ఏడ్పును ఆపడం ఎవరి తరమూ కాలేదు. ఆమె పరిస్థితిని చూసిన వారంతా అయ్యో పాపం.. అంటూ ఆవేదన చెందారు. ఆమెతోపాటు మరో కూతురు పుష్పవతి కూడా బోరున విలపించింది.

నీలావతి, యోగేశ్వరమ్మ, సరస్వతి, విద్యశ్రీ మృతదేహాలకు అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాలను బంధువులకు అప్పగించారు. వారు ఆయా గ్రామాలకు తరలించారు. కూడేరు సీఐ రాజు, ఉరవకొండ ఎస్ఐ జనార్దన్ నాయుడు అనంతపురం మార్చురీ వద్ద బాధితులతో వివరాలను సేకరించారు.

మంత్రి కేశవ్ దిగ్భ్రాంతి

కూడేరు మండలం కమ్మూరు గ్రామ సమీపంలో ఆటోను కారు ఢీకొట్టిన ప్రమాదంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లతోపాటు మూడు నెలల పసికందు మృతిచెందడంతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం తనను ఎంతో కలచివేసిందని మంత్రి ఆవేదన చెందారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ప్రమాదంలో మరణించిన వారిని ఆయా గ్రామాలకు తరలించేందుకు పయ్యావుల సోదరులు ఏర్పాట్లు చేశారు.

డీఈఓ బ్లాగ్‌లో టీచర్ల సీనియారిటీ లిస్ట్

10లోపు అభ్యంతరాలు చెప్పండి: డీఈఓ

అనంతపురం విద్య, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల తాత్కాలిక సీనియారిటీ జాబితాలను డీఈఓ బ్లాగ్‌లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచినట్లు డీఈఓ ప్రసాద్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జాబితాను టీచర్ల సమాచార వ్యవస్థ (టిస్) ఆధారంగా రూపొందించామని, ఆ జాబితాను బ్లాగులో ఉంచినట్లు పేర్కొన్నారు. సీనియారిటీ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే.. ఈనెల 10వ తేదీలోగా జిల్లా సైన్స్ సెంటర్‌లో అందజేయాలని పేర్కొన్నారు. అభ్యంతరాలు చెప్పే టీచర్లు తమ పేరు, ఐడీ, ఉద్యోగ కేటగిరీ వివరాలతోపాటు, సీనియారిటీలో ఎక్కడ అభ్యంతరం ఉందో స్పష్టంగా, ఆధారాలతో సహా తెలియజేయాలన్నారు.

అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

గుంతకల్లు టౌన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బీరప్ప సర్కిల్‌లో నివాసముంటున్న వడ్డె మస్తాన్(55)అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి మృతి చెందినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన మేరకు.. వికలాంగుడైన మస్తాన్ బీరప్ప సర్కిల్‌లో నివాసముంటున్నాడు. కుమారుడు పామిడిలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పింఛన్ డబ్బులు తీసుకుని ఆదివారం మధ్యాహ్నం ఆర్టీసీ డిపో పక్కన ఉన్న పెట్రోల్ బంకు వెనుక చెట్ల కింద మద్యం సేవించేందుకు వెళ్లాడు. సోమవారం మస్తాన్ తమ్ముడి కొడుకు 100 నెంబరుకు ఫోన్ చేసి మస్తాన్‌ను హత్య చేశారని ఫిర్యాదు చేశాడు. వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవు. మద్యం బాటిళ్లు పడి ఉండటాన్ని గుర్తించి అతిగా మద్యం సేవించి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కొడుకు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 226846

PLOT FOR SALE
Commercial Plot for Sale అనంతపురం నుండి బెంగళూరు (NH - 44, Beside Gayathri Milk Fac tort) బైపాస్ రోడ్ ప్రక్కనే 65.6 cents గల భూమి అమ్మకానికి కలదు Clear Title Deed & Compound Wall ఉన్నది Cont: 9963726464,9490055366.
AJA-3835

గాయత్రి జ్యోతిష్యం
పండిట్ ఎస్.వి.శాస్త్రిగారు 50సం॥లుగా ఆంధ్ర, కర్నాటకలో ప్రసిద్ధి చెందినారు. విద్య, స్త్రీ పురుష ప్రేమ, లగ్నం, సంతానం, స్త్రీ పురుష వశీకరణ, వ్యాపార ఆర్థిక కుటుంబ సమస్యలకు సంప్ర:9440532926
AJA-226851

కావలెను
ధర్మవరం టౌన్‌లో గోడౌన్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డు కావలెను. జీతం 12000/-. సంప్ర. Cell:9381838140.
AJA-226850

WANTED
'నందూ టైమ్స్' లో మంత్లీ మ్యాగజైన్ నందు పని చేయుటకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని మండలాల వారిగా అనుభవం కలిగిన రిపోర్టర్స్ కావలెను. సెల్ : 98664 40851.
AJA-krishna

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - పబ్లిసిటీ

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ చిన్న ప్రకటన పెద్ద స్పందన

న్యూస్ బాక్స్

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

రాప్తాడు, మార్చి3 (ఆంధ్రజ్యోతి): మండలంలో చేసిన ఉపాధి హామీ పనులపై నిర్వహించిన 17వ విడత సామాజిక తనిఖీపై మంగళవారం ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ఉపాధి హామీ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరుకావాలని తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

అనంతపురం సెంట్రల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): వ్యాసరచనతో విద్యార్థుల్లో విజ్ఞానం వికసిస్తుందని ఎస్ఎస్‌బీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ సరిత పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్, మహిళా పోలీస్, డబ్ల్యూఈఎస్ సంయుక్తాధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ... పితృస్వామ్య నిబంధనలు, స్త్రీ, పురుష అసమానతలపై సమాజాన్ని మేల్కొలిపేలా వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బాబా ఫక్రుద్దీన్, జైను బేగం, డబ్ల్యూఈఎస్ కన్వీనర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

● గీత కుల ప్రతినిధుల వినతి

అనంతపురం అర్బన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కల్లుగీత కార్మికుల ముద్దు బిడ్డ, స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డీఆర్‌ఓ మలోలకు గీత కులస్థుల ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో టీడీపీ ఈడిగ సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ వేణు గోపాల్ గౌడ్, గీత కులస్థుల ప్రతినిధులు నారాయణస్వామి, లాలెప్ప, నాగరాజు, తుమ్మల నారాయణస్వామి, జగదీష్, గంగాధర్, ప్రకాష్, నరేంద్ర, రవి, పుల్లయ్యలు డీఆర్‌ఓకు వినతి పత్రం అందజేశారు. గౌతు లచ్చన్న విగ్రహాన్ని స్థానిక పీటీసీ వద్ద ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

'మసీదుల పరిసరాలను శుభ్రం చేయించండి'

అనంతపురం క్రైం, మార్చి3(ఆంధ్రజ్యోతి): నగరంలోని మసీదుల పరిసరాలలో మురుగు కాలువలను శుభ్రం చేయించాలని 12వ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ కమిషనర్‌ను కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కారి వేదికలో కమిషనర్ బాలస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు.

సొంత స్థలం ఇస్తా... ట్యాంకులు నిర్మించండి

● ప్రజాసమస్యల పరిష్కార వేదికలో సర్పంచ్ వినతి



అధికారులకు వినతి పత్రం ఇస్తున్న చిన్నంపల్లి సర్పంచ్

అనంతపురం రూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి రెవెన్యూ యంత్రాంగం నుంచి సరైన స్పందన లేదని, గ్రామంలోని సొంత భూమిలో స్థలం ఇస్తానని మండలంలోని చిన్నంపల్లి పంచాయతీ సర్పంచ్ శివ శంకర్.. జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఆ స్థలంలో ట్యాంకులు నిర్మించాలని విన్నవించారు. ఈ మేరకు ఆయన సోమవారం రాప్తాడు మండల కేంద్రంలో జరిగిన జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వెంటనే అనుమతించి ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరినట్లు తెలిపారు.

తెలంగాణలోని హోంగార్డులను ఏపీకి రప్పించాలి

● ఎస్పీకి ఏఐవైఎఫ్ నాయకుల వినతి

అనంతపురం విద్య, మార్చి 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో పనిచేస్తున్న పలువురు ఆంధ్రా హోంగార్డులను ఏపీకి బదిలీ చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంతోష్‌కుమార్, ఇతర నాయకులు సోమవారం కలెక్టర్ వినోద్‌కు మార్, ఎస్పీ జగదీష్‌ను వేర్వేరుగా కలిశారు. ఏపీకి చెందిన వేలాది మంది హోంగార్డులు రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణాలోనే ఉండిపోయారన్నారు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఏపీ ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. ఈ మేరకు కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రాలు సమర్పించారు. ఆ సంఘం నాయకులు ధనుంజయ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ చట్టంలో అసంబద్ధాలు తొలగించాలి : ఎస్టీయూ

అనంతపురం విద్య, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ బదిలీల చట్టం డ్రాఫ్ట్‌లోని అసంబద్ధాలను తొలగించాలని ఎస్టీయూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ... టీచర్ల బదిలీలకు ప్రభుత్వం కొత్త చట్టం తెస్తోందన్నారు. స్టేషన్, సర్వీసు పాయింట్లకు సంబంధించి ఏ ఉపాధ్యాయుడూ నష్టపోకుండా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. సంఘాల నాయకులు నుంచి టీచర్ల నుంచి వచ్చే వినతులను పరిశీలించి, అసంబద్ధాలను తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణిభూషణ్, ఇతర నాయకులు శివయ్య ఆచారి, కృష్ణమోహన్, బాబ్జి నాయక్, చలపతి, చంద్రశేఖర్ స్వామి, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో ఎరా విద్యార్థులకు పతకాలు

అనంతపురం రూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): న్యూఢిల్లీ సిల్వర్ జోన్ ఒలింపియాడ్‌లో స్థానిక ఎరా ఇంటర్నేషనల్ విద్యార్థులు పతకాలు సాధించారు. వారిని సోమవారం పాఠశాల యాజమాన్యం అభినందించారు. పాఠశాల చైర్మన్ అరుణ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి మాట్లాడుతూ...డిసెంబరులో జరిగిన ఒలింపియాడ్ పరీక్షల్లో పాఠశాల నుంచి 25మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇంగ్లీష్ సబ్జెక్టులో ఏడు స్వర్ణ పతకాలు, మూడు రజతం, మూడు కాంస్య పతకాలు వచ్చాయని తెలిపారు.

పలువురు విద్యార్థులకు జిందాల్ స్కాలర్‌షిప్



స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థులు

అనంతపురం సెంట్రల్, మార్చి 3(ఆంధ్ర జ్యోతి): జేఎన్టీయూ అనుబంధ మిట్స్ కళాశాల విద్యార్థులు సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌నకు ఎంపియ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ సోమవారం తెలిపారు. సామాజిక సేవలో భాగంగా ప్రతిభ కల్గిన 20మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.9వేల నుంచి రూ.14,400 వరకు జిందాల్ సంస్థ ఆర్థిక చేయూతనిస్తుందని పేర్కొన్నారు. దీనిపై కరస్పాండెంట్ విజయ భాస్కర్ చౌదరి, ఈడీ కీర్తి నాదేండ్ల హర్షాన్ని వ్యక్తంచేశారు. స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ సమీన, మౌలాలి పాల్గొన్నారు.

రుణం... గరం..గరం..!



సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలకు హాజరైన దరఖాస్తుదారులు (ఫైల్)

● సబ్సిడీ రుణాలకు పెరుగుతున్న పోటీ
● స్థానిక నాయకులను పట్టుబడుతున్న ఆశావహులు
● సర్దిచెప్పే మాటలను వినని వైనం

అనంతపురం రూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): సబ్సిడీ రుణాలకు తీవ్ర పోటీ నెలకొంది. ఆశావాహుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మండల స్థాయి నాయకులను కలుస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. అయితే అనుకున్న స్థాయిలో రుణాల యూనిట్లు మండలానికి మంజూరు కాకపోవడం నాయకులకు తలనొప్పిగా మారుతోంది. రుణాల కోసం తమ వద్దకు వచ్చే వారికి ఏం సమాధానం చెప్పలేని స్థితిలో పడిపోయారు. సర్దిచెప్పే విధంగా మాట్లాడితే అంతే సంగతి. వారి మాటలకు పెడర్థాలు తీస్తూ పలువిధాల వంకలు పెడుతున్నారు. ఈక్రమంలో రుణం మంజూరు ప్రక్రియ కాస్త గరం..గరం మారుతోంది.

యూనిట్లు తక్కువ... పోటీ ఎక్కువ

గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు సబ్సిడీ రుణాల ఊసేలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక తిరిగి సబ్సిడీ రుణాల మంజూరు చేపట్టింది. ఈ క్రమంలో ఆశావాహులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. మండలంలో అనంతపురం అర్బన్ పరిధిలోని నాలుగు పంచాయతీలకు, రాప్తాడు నియోజకవర్గంలోని రూరల్ పరిధిలో 21 పంచాయతీలకు కలసి 70 యూనిట్ల రుణాలు మంజూరయ్యాయి. ఇందులో రూరల్ పరిధిలో 21 పంచాయతీలకు సంబంధించి బీసీ కులాలకు 30యూనిట్లు, ఈబీసీ, ఇతర కార్పొరేషన్‌లకు 9, జనరిక్ మెడికల్ షాపుల్లో బీసీలకు రెండు, ఈబీసీ, ఇతర కార్పొరేషన్‌లకు మూడు (రెడ్డి కార్పొరేషన్-1, బ్రాహ్మణ కార్పొరేషన్-1, కమ్మ కార్పొరేషన్-1) చొప్పున మంజూరయ్యాయి. అదేవిధంగా కాపు కులా లకు ఐదు యూనిట్లు మంజూరు చేశారు. మొత్తం 55 యూనిట్లు రూరల్ ప్రాంతాలకు కేటాయించారు. మిగిలినవి అర్బన్ పరిధిలోని నాలుగు పంచాయతీలకు కేటాయించారు. వీటికి మండల వ్యాప్తంగా 866 దరఖాస్తులు వచ్చాయి. అధికారులు ఇటీవల ఇంటర్వ్యూలు పూర్తి చేశారు. దరఖాస్తులను బట్టి చూస్తే రుణాలకు ఏస్థాయిలో పోటీ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉండగా బ్యాంకుల వారీగా కేటాయించిన యూనిట్లపై సంబంధిత వర్గాల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కులాలు తక్కువ ఉన్న చోట ఎక్కువ యూనిట్లు... ఎక్కువ కులాలున్న ప్రాంతాలకు తక్కువ యూనిట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. దీంతో సంబంధిత వర్గాల నుంచి అసహనం వ్యక్తం అవుతోంది.

తమకే రుణాలు దక్కాలని పట్టు

సబ్సిడీ రుణాల ప్రక్రియ ప్రారంభం నుంచి ఆశావాహులు వాటిపై ఆశలు పెట్టుకున్నారు. వారికి అనుకూలమైన, సన్నిహితంగా ఉన్న నాయకులను కలిసి ఒత్తిడి తెస్తున్నారు. ఇంటర్వ్యూలు ముగిసిన తరువాత పరిస్థితి మరింత పెరిగింది. రుణ యూనిట్లు తక్కువగా ఉండటంతో ఎవరికి మంజూరు చేయించాలో తెలియని అయోమయ స్థితిలో నాయకులు పడిపోయారు. సర్దిచెప్పే ప్రయత్నాలు చేస్తే ఆశావహులు ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో అలకలు, గుసగులాడటం జరుగుతోంది. ఈ సంఘర్షణలో రుణాలు ఎవరికి దక్కుతాయో వేచిచూడాలి.

క్లబ్‌లో బార్..!



క్లబ్ ఆవరణలో చేపడుతున్న నిర్మాణం

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అనంతపూర్ క్లబ్‌ను బార్‌లా మారుస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలోని క్లబ్ ఆవరణలో వైన్‌షాపునకు కేటాయించారు. అక్కడితో ఆగకుండా లోపల ఉన్న ఓ గదిని ఆక్రమించుకుని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టారు. ఇదివరకు ఆ గదిని అద్దెకు తీసుకున్న ఓ వ్యక్తికి సుమారు రూ.10లక్షలు గుడ్‌విల్ చెల్లించి వైన్‌షాపు దుకాణదారుడు లోపలి గదిని ఆక్రమించుకున్నారు. ఇదే విషయమై క్లబ్‌లో పెద్ద చర్చ సాగుతోంది. గతంలో ఉన్న గది స్థానంలో వైన్ షాపులోకి అటాచ్డ్ గది నిర్మాణం చేపట్టారు. క్లబ్ ద్వారా నేరుగా వైన్‌షాపు నిర్వాహకులకు అద్దెకు ఇవ్వకుండా గుడ్‌విల్ పేరుతో జేబులు నింపుకుంటున్నారు. క్లబ్ ఆవరణలో వైన్‌షాపునకు గది కేటాయించడం, అటాచ్డ్ రూంగా క్లబ్ లోపల ఉన్న గదిని ఇవ్వడం పట్ల ఇప్పటికే మెజార్టీ సభ్యులు క్లబ్ కమిటీతో విభేదించినట్లు సమాచారం. లేదు లేదంటూనే క్లబ్‌ను బార్‌గా మార్చేందుకు ఇదంతా చేస్తున్నారనే విమర్శ గట్టిగానే వినిపిస్తోంది. ఇలా ఇష్టానుసారంగా వ్యవహరించడంతో క్లబ్‌కు వచ్చే ఆదాయానికి గండిపడుతోంది. అంతేగాకుండా క్లబ్‌పై ప్రజల్లో ఉన్న అపోహలకు మరింత ఊత మిస్తోంది. ఇప్పటికే క్లబ్‌లో ఎటువంటి నిర్మాణాలు, ఎన్నికలు జరపకూడదని వాదన ఉంది. ఈ విషయం కలెక్టర్, క్లబ్ చైర్మన్ పరిధిలో ఉంది. అయినా నిబంధనలకు విరుద్ధంగా ఇలా నిర్మాణాలు చేపట్టడం పట్ల ఏమి సమాధానం చెబుతారో వేచి చూడాలి.

నీలం సంజీవరెడ్డి స్టేడియం క్రీడాకారులదే..

● శాప్‌కు అప్పగించాలని దశలవారీగా ఉద్యమం : మచ్చా

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): నీలం సంజీవరెడ్డి స్టేడియాన్ని క్రీడాకారులు, క్రీడల కోసమే కేటాయించాలని రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు. స్టేడియం పై పోలీసుల పెత్తనం లేకుండా చూడాలని, వెంటనే శాప్‌కు అప్పగించాల న్నారు. అన్ని రాజకీయ పార్టీలతో, ప్రజా సంఘాలు, యువజన, క్రీడా సంఘాలతో సమన్వయకమిటీ ఏర్పాటు చేసి దశల వాజురీగా ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. కలెక్టర్ పర్యవేక్షణలో డీఎస్ఏకు స్టేడియాన్ని అప్పజెప్పాలన్నారు. 60ఏళ్ల చరిత్ర కలిగిన స్టేడియాన్ని పోలీసులు వచ్చి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేలా వ్యవహరించడం దారుణమని మండిప డ్డారు. స్టేడియంలో వాకర్స్ నుంచి డబ్బులు వసూలు చేయడం తగదన్నా రు. అటు క్రీడాకారులు, ఇటు వాకర్స్ స్టేడియాన్ని దూరం చేయడానికే డబ్బులు వసూలును తెరపైకి తెచ్చారని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, క్రీడా శాఖ మంత్రి, శాప్ ఉన్నతాధికారుల దృష్టికి ఈ విష యాన్ని తీసుకెళ్తామని తెలిపారు. వారూ పరిష్కరించని పక్షంలో ఆందోళనలో భాగంగా ధర్నాలు, నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.

'గాదె' విజయంపై హర్షం

అనంతపురం విద్య, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ, ఇతర మిత్ర సంఘాల అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించడంపై ఆ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న గాదె శ్రీనివాసులు నాయుడును గెలిపించిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులకు తమ జిల్లా పక్షాన, యూనియన్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. తమ ఎమ్మెల్సీ గాదె ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలపై భవిష్యత్తులో మరింత పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఉపాధ్యాయులకు భరోసాగా నిలుస్తామని తెలిపారు. అలాగే ఏపీటీఎఫ్ 1938 బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె విజయం సాధించడం ఆనందంగా ఉందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీనివాసనాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గాదె విజయానికి ఏపీటీఎఫ్ యూనియన్ సీనియర్ నేతలతోపాటు, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి, సంఘం నేతల కృషి, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులు శ్రమ అభినందనీయమన్నారు.

డంప్ యార్డ్‌ను తొలగించాలని వినతి

అనంతపురం కల్చరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): నగర శివారులోని గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ సంయుక్త ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ మేయర్ వసీం, కమిషనర్ బాలస్వామిని కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఇప్పటికైనా డంపింగ్ యార్డును తొలగించి, నగరం చుట్టూ ఉన్న పంచాయతీల్లోని ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుకునే అవకాశాన్ని పాలకులు కల్పించాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకుడు వీరనారప్ప, లెక్చరర్స్ కాలనీ ప్రెసిడెంట్ కిష్టప్ప, సురేష్, విశ్రాంత ప్రిన్సిపాల్ భాస్కర్, టీవీ రెడ్డి, బాల కృష్ణ, మాజీ సర్పంచ్ హుస్సేన్, టీడీపీ నాయకుడు రసూల్, రాజీవ్ కాలనీ ఉపసర్పంచ్ మసూద్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, ముత్తుజ, సీన, వెంకటేష్, ఓబులేసు, లతీఫ్, ఎర్రిస్వామి, వరలక్ష్మి, నూరుల్లా, అనీల్, ఇస్మాయిల్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయాన్ని జిల్లా రైతులు ఉపయోగకరంగా మార్చుకోవాలని, ఇందుకు అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ప్రకృతి వ్యవసాయంలో ఖరీఫ్ యాక్షన్ ప్రణాళికపై జిల్లా స్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రాథమిక విభాగంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లా పేరుగాంచిందని, ఈ సెక్టార్లో ఉత్తమమైన అధికారులు ఉన్నారని తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మీనాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఉద్యాన శాఖ డీడీ నరసింహారావు, డీఆర్‌డీఏ పీడీ ఈశ్వరయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ మెలకువలతో ఆత్మస్థైర్యం

అనంతపురం విద్య, మార్చి 3(ఆంధ్రజ్యోతి): బాలికలు, మహిళలు ఆత్మరక్షణ మెలకువలు నేర్చుకుంటే... ఆత్మస్థైర్యంతో అఘాయిత్యాలను ఎదుర్కోవచ్చని కలెక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. సమగ్రశిక్ష ప్రాజక్టు ఆధ్వర్యంలో స్కూళ్లలో ఆరుజీ నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులకు ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్పించే అనంత ఆత్మరక్షణ కార్యక్రమాన్ని సోమవారం నగరంలోని ఎస్కేడీ హైస్కూల్‌లో కలెక్టర్ ప్రారంభించారు. జిల్లాలో 465 స్కూళ్లలో 20 విడతలుగా 45,640 మంది విద్యార్థులకు నైపుణ్యాలను నేర్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు, వ్యాయామ టీచర్లు, మహిళా టీచర్లు ఈ నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. సమగ్రశిక్ష ఏపీసీ శైలజ మాట్లాడుతూ... అన్ని ప్రభుత్వ యాజమాన్య స్కూళ్లలో ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికుమార్, ఎంఈఓ వెంకటస్వామి, సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారులు చంద్రశేఖర్, నారాయణస్వామి, గోపాలకృష్ణ, గురుమణికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సర్వేలను పకడ్బందీగా చేపట్టాలి : కమిషనర్

అనంతపురం క్రైం,మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : నగర పరిధిలో పీ-4తో పాటు ఇతర సర్వేలను పకడ్బందీగా చేపట్టాలని నగర కమిషనర్ బాలస్వామి ఆదేశించారు. సోమవారం కౌన్సిల్‌హాల్‌లో డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి కమిషనర్ అధికారులతో సమావేశమయ్యారు. జీరో ప్రాపర్టీ లక్ష్యాన్ని చేధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్ పీ-4 విధానాన్ని రూపొందించిందన్నారు. అలాగే ఎంఎస్ఎంఈ, చిల్డ్రన్ విత్‌ఔట్ ఆధార్, మిస్సింగ్ సిటిజెన్ డేటా, వర్క్ ఫ్రమ్ హోమ్ డేటా వంటి సర్వే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.

మహిళల ర్యాలీ

అనంతపురం క్రైం,మార్చి 3(ఆంధ్రజ్యోతి): మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత వారోత్సవాల సందర్భంగా నగరంలో మహిళల ర్యాలీ నిర్వహించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీఓ కేశవనాయుడు, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి, మెప్మా పీడీ విశ్వజ్యోతి, చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ చంద్రకళ, టూటౌన్ సీఐ శ్రీకాంత్, డీసీపీ కౌన్సిలర్స్ నర్మద, ఉమాదేవి, ఔట్ రీచ్ వర్కర్ కమలాక్షి, లీగల్ ప్రొబెషనరీ ఆఫీసర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలి

రాప్తాడు, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): మహిళలు, విద్యార్థులు ఆపద సమయంలో డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీఐ శ్రీ హర్ష తెలిపారు. మండలంలోని హంపాపురం వద్ద ఉన్న శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థుల తల్లితండ్రుల సమావేశం నిర్వహించారు. సీఐ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కళాశాల కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ, చైర్మన్ క్రిష్ణారెడ్డి, వైస్ చైర్మన్ రవీంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమిస్తాం

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్



కోటంక వద్ద ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటున్న రాంభూపాల్

గార్లదిన్నె, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామీ చట్టాలన్నిటినీ నిర్వీర్యం చేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలపరిధిలోని కోటంకలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను సోమవారం రాంభూపాల్ పరిశీలించారు. ఉపాధి కూలీలతో సమస్యలు అడిగి తెలుసున్నారు. తమ శ్రమకు తగ్గ కూలీ పడక పోవడంతో పాటు గత ఐదు వారాల నుంచి బిల్లులు పడక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని కూలీలు మొరపెట్టుకున్నారు. అనంతరం రాంభూపాల్ మాట్లాడుతూ... గతంలో ఈ పథకం ద్వారా గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించడంతో పాటు పనులు చేసే ప్రాంతాలలో మజ్జిగ, నీరు, నీడ సౌక ర్యం కల్పించేవారన్నారు. దివ్యాంగులకు కూడా పనులు కల్పించేవారన్నారు. ప్రస్తుతం కూలీలు చేసిన పనులకు కూడా సక్రమంగా డబ్బుల చెల్లించడం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి పథకానికి బడ్జెట్‌లో నిధుల కోత విధించడంతో పాటు ఉన్న సౌకార్యాలను రద్దు చేసిందని ఆరోపించారు. కూలీలకు రావాల్సిన బిల్లులను తక్షణమే చెల్లించి, పనుల వద్ద సౌకార్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి, నాగార్జునరెడ్డి, రామసుబ్బారెడ్డి, వలి, రవి, రవితేజ, ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.



అలంకరణలో పోతలయ్య, చెన్నకేశవ, లింగమయ్య స్వామి మూలవిరాట్లు

వైభవంగా జ్యోతుల ఉత్సవం

కనగానపల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని దాదులూరు పోతలయ్య స్వామికి భక్తులు జ్యోతులు, బోనాలు సమర్పించి మెక్కులు తీర్చుకున్నారు. దాదులూరు పరుషలో రెండో రోజైన సోమవారం పోతలయ్య, చెన్నకేశవ స్వామి, బంగారు లింగమయ్య స్వామికి ఫలహారపు బండ్లతో భక్తులు ఆలయ ప్రదక్షిణలు చేసి మెక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు పూజారులు, పోతురాజులు గ్రామ సమీపంలో జల్దిపూజ నిర్వహించారు. అలాగే మూడో రోజు మంగళవారం గావుల మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పూజారులు తెలిపారు. స్వాములను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. జాతరలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



స్వాములను దర్శించుకునేందుకు పెద్దఎత్తున వచ్చిన భక్తులు

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

● ప్రమాదంపై ఎమ్మెల్యే శ్రావణిశ్రీ దిగ్భ్రాంతి

గార్లదిన్నె, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : కూడేరు మండలం కమ్మురు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెళ్లు, అభం సుభం తెలియని చిన్నారి మృతి చెందడం బాధకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

గార్లదిన్నె, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): కమ్మూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయిన మృతుల కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందని శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటి సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులను సోమవారం ఆయన నగరంలోని ప్రభుత్వాసుపత్రిలో పరా మర్శించారు. అలాగే మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాస్పత్రికి వెళ్లి మృతులకు నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున అందజేశారు. అలాగే ఆటో డ్రైవర్ చికిత్స కోసం రూ. 10వేలు అందజేశారు. టీడీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల క్రిష్ణయ్య, నాయకులు పాండు, గోరకాటి వెంకటేష్, సుబ్బయ్య, రాము, రంగనాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప

అనంతపురం కల్చరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కమ్మూరు వ ద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రమాదంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లతో పాటు చిన్నారి మృతి చెందడం దిగ్భ్రాంతికరమన్నారు. మృతులకు సంబంధించి ఒక్కొకరికి రూ. 20లక్షలు చొప్పున పరిహార మందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. తీవ్రగాయాలైన వారికి మెరుగైన వైద్య సాయం, కుటుంబ పోషణకు ఆర్థికసాయం అందించాలని కోరారు. ప్రమాదానికి కారకులైన వారిని తప్పించేందుకు కొందరు యత్నిస్తున్నట్లు మృతుల బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని కోరారు.

రూ.3.65 లక్షల విలువైన ఎరువులు సీజ్

శింగనమల, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని తరిమెల గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అమ్ముతున్న బయో స్టిములంట్ ఎరువులను వ్యవసాయశాఖ ఏడీ వెంకటరాముడు సీజ్ చేశారు. గ్రామంలో భైరవ ఫర్టిలైజర్, నిత్య ఆగ్రో ఎజెన్సీని ఏడీ తనిఖీ చేశారు. నిత్యా అగ్రోఏజెన్సీలో అనుమతులు లేకుండా అమ్ముతున్న రూ.3.65.309 విలువైన బయో స్టిములెంట్ ఎరువులను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం కల్లుమడి, తరిమెల రైతుసేవా కేంద్రాల్లో రైతు రిజిస్ట్రేషన్ ప్రకియను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఓ అన్వేష్‌కూమార్ పాల్గొన్నారు.

చియ్యేడు టీచర్‌పై సీఎం, మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు

● గుట్టుగా విద్యాశాఖాధికారుల విచారణ

అనంతపురం విద్య, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): అనంతపురం రూరల్ మండలం చియ్యేడు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఓ స్కూల్ అసిస్టెంట్‌పై కొందరు స్థానికులు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. విద్యాశాఖ మంత్రి నుంచి ఆదేశాలు రావడంతో విద్యాశాఖాధికారులు గుట్టుగా విచారణ చేస్తున్నారు. ఆ స్కూల్‌లో పనిచేసే టీచర్ అడ్డగోలు నియామకం, అక్రమాదాయాలపై ఫిర్యాదు చేశారు. పీహెచ్ కోటా కింద లబ్ధిపొందారనీ, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారనీ, ఓ ధాబా నిర్వహిస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు. చియ్యేడులో రాజకీయాల్లో సైతం తలదూర్చి, నాలుగేళ్ల కిందట ఎన్నికల్లో ఓటు వేసి... తన బ్యాలెట్ పేపర్‌ను ఫొటో తీసి... వాట్సాప్‌లో సర్పంచ్ అభ్యర్థికి పంపించాడన్న ఆరోపణలూ వినిపించాయి. ఇటీవల రూ.68 లక్షలలో ధాబా వ్యాపారం మొదలెట్టాడనీ, రియల్ ఎస్టేట్ కూడా బినామీ పేర్లతో నడపుతున్నాడంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ అంశాలపై ఇటీవల కొందరు.. సీఎం, విద్యాశాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. మంత్రి ఆదేశాలతో ఇటీవల అధికారులు విచారణకు వెళ్లారు. నేటికీ చర్యలు తీసుకోకపోవడంపై అనేక విమర్శలు వస్తున్నాయి. దీనిని తొక్కిపెడతారో... చర్యలు తీసుకుంటారో చూడాలి.

జాతీయ పారా పోటీలకు ముగ్గురి ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ సభ్యులు

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి పారా పవర్ లిఫ్టింగ్ పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారు. స్థానిక అశోక్‌నగర్‌లోని డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో సోమవారం రాష్ట్రస్థాయి పారా పవర్‌లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లాకు చెందిన చందన, బాబా, బింజయ్య అను ముగ్గురు ఈ నెల 16 నుంచి ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో నిర్వహించే జాతీయ స్థాయి పారా పవర్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. వారికి జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాసులు, సీనియర్ పారా క్రీడాకారులు సాకే బాబు, యువకిరణ్ రెడ్డి అభినందనలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

పోక్సో కేసులో నిందితుడి అరెస్టు

బెళుగుప్ప, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ తండాకు చెందిన మైనర్ బాలికను మోసగించిన రాతిబావివంక తండాకు చెందిన ఓ వ్యక్తిపై గత నెల 23వ తేదీన మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. బాధితురాలి ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఈ మేరకు నిందితుడిని గుండ్లపల్లి క్రాస్ వద్ద ఎస్‌ఐ శివ, సిబ్బంది కలిసి దాడులు చేసి సోమవారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. అతడిని కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించారన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళి



పార్వతమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ధర్మతేజ

శెట్టూరు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ములకలేడు ఎంపీటీసీ సభ్యుడు జీఎల్ లింగప్ప తల్లి, టీడీపీ కార్యకర్త పార్వతమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు, టీడీపీ నేత దేవినేని ధర్మతేజ వెంటనే ఆ గ్రామానికి వెళ్లి పార్వతమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. తర్వాత ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

హెచ్చెల్సీ బ్రిడ్జికి రంధ్రం

కణేకల్లు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్యం వద్ద ఉన్న హెచ్చెల్సీ బ్రిడ్జికి సోమవారం చిన్నపాటి రంధ్రం పడింది. దానిని స్థానికులు వెంటనే పూడ్చి వేశారు. ఈ బ్రిడ్జిపై కణేకల్లు నుంచి ఉరవకొండకు నిత్యం అనేక వాహనాదారులు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా ఇటీవల హెచ్చెల్సీ బ్రిడ్జిలన్నీ ఒక్కొక్కటిగా కూలుతున్నాయి. తాజాగా మాల్యం బ్రిడ్జికి కూడా చిన్నపాటి రంధ్రం పడింది. కింద భాగంలో ఇప్పటికే పూర్తిగా శిథిలావస్థకు చేరుకోగా తాజాగా పైభాగంలో రంధ్రం ఏర్పడడంతో స్థానికులు ఆందోళన చెందారు. వెంటనే తమ చేతనైనకాటికి దానిని పూడ్చివేశారు. అధికారులు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని వారు కోరారు.

కంచె ఏర్పాటుకు భూమిపూజ

గుంతకల్లుటౌన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 4వ వార్డులో గల సోనియాగాంధీ కాలనీలో మున్సిపాలిటీ రిజర్వ్‌డ్ స్థలాలకు మున్సిపల్ అధికారులు టీడీపీ ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో సోమవారం కంచె ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ.. కాలనీలో సర్వే నెంబరు 597లో ఉన్న రిజర్వ్‌డు స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా కంచె ఏర్పాటు చేయనున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని రిజర్వ్‌డు స్థలాలకు కంచె ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, కమిషనర్ నయీమ్ అహ్మద్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ ఢీ

● తప్పిన ప్రాణాపాయం

బెళుగుప్ప, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండ్లపల్లి క్రాస్ హైవేలో ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ ఢీకొన్నాయి. బళ్లారి నుంచి కళ్యాణదుర్గం డిపోకు వెళుతున్న బస్సు, కణేకల్లు మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన ట్రాక్టర్ పరస్పరం ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజన్ నుజ్జునుజ్జయింది. వేగంగా రావడంతో అదుపుకాక ఢీకొట్టుకుని ఆ రెండు వాహనాలు రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్లాయి. అదృష్టవశాత్తూ ఎవరికీ ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రమాద స్థలం పరిశీలన

కూడేరు, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమ్మూరు గ్రామ సమీపంలో గత ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని సోమవారం పలుశాఖ అధికారులు పరిశీలించారు. జిల్లా రవాణా అధికారి వీరరాజు, ఎంవీఐ మనోహర్ రెడ్డి, జాతీయ రహదారుల డీఈ రాధిక, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులుతోపాటు తహసీల్దారు మహబూబ్‌బాషా ప్రమాద స్థలం వద్ద రోడ్డును పరిశీలించారు. ఆ ప్రదేశం ప్రమాద స్థలం కాదని, సమగ్ర నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపుతామని అధికారులు తెలిపారు.

రబీ పంటలపై ఆరా

ఉరవకొండ, మార్చి3(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్ద ముష్టూరు సమీపంలో రబీలో సాగు చేసిన పలు పంటలను సూపర్ చెక్ రికార్డు నిమిత్తం అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయా రైతులతో మాట్లాడుతూ.. ఏ పంటలు సాగు చేశారని అడిగి తెలుసుకున్నారు. తర్వాత వ్యవసాయాధికారులు పంట నమోదు చేసిన రికార్డులను తనిఖీ చేశారు. ఏవో శుభకర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలు

కూడేరు, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రం సమీపంలోని అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారిపై సోమవారం అడ్డంగా నిలిచి ఉన్న లారీని అనంతపురం వైపునకు వస్తున్న కారు ప్రమాదవశాత్తూ ఢీకొంది. దీంతో కారులో ఉన్న రాజగోపాల్, చిన్నారి ద్రితిలకు స్వల్పగాయాలయ్యాయి.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

పెద్దవడుగూరు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని కేజీబీవీలో టెన్త్, ఇంటర్ చదువుతున్న 92మంది బాలికలకు ఎస్‌ఐ ఆంజనేయులు సోమవారం అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాసి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. జమేదార్ అనిష్‌బాషా, ప్రిన్సిపాల్ ఉష పాల్గొన్నారు.

రూ.3.48 లక్షల రికవరీకి ఆదేశం



ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

రాయదుర్గం రూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పనుల వివరాలను తెలిపేందుకు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వద్ద సోమవారం నిర్వహించిన ప్రజావేదికలో రూ.3.48 లక్షల రికవరీ, రూ.1.12 లక్షల అపరాధ రుసుముకి అధికారులు ఆదేశించారు. ఉపాధిహామీ పథకం, పీఆర్ విభాగంలో 2023 ఏప్రిల్ 1 నుంచి, 2024 మార్చి 31 వరకు రూ. 10 కోట్ల వ్యయంతో జరిగిన 738 పనులపై వారం రోజుల పాటు సామాజిక తనిఖీ చేసి ఆ వివరాలను ప్రజావేదికలో వెల్లడించారు. డ్వామా ఏపీడీ అయేషా, ఎంపీడీఓ కొండన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డ్వామా పీడీ సలీంబాషా, ఏపీడీ సుధాకర్‌రెడ్డి, విజిలెన్స్ అంబుడ్స్‌మెన్ వెంకటశివారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చదం పంచాయతీలో రూ. 4.99 లక్షలు ఎంక్వయిరీ వేయగా రూ.1.66 లక్షల రికవరీకి ఆదేశించారు. రూ.16 వేలు అపరాధరుసుము విధించారు. నాగిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో రూ.18 వేల రికవరికీ ఆదేశించగా రూ. 3500 అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. జుంజురంపల్లి పంచాయతీలో రూ. ఏడు వేలు రికవరీకి ఆదేశించగా రూ. 28 వేలు అపరాధ రుసుము విధించారు. కెంచానపల్లి పంచాయతీలో రూ. 21 వేలు రికవకీకి ఆదేశించగా రూ. ఐదు వేలు అపరాధరుసుము విధించామన్నారు. పని ప్రదేశాల్లో నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయలేదని, కొన్ని పంచాయతీలలో పనుల నిర్వహణలో నిధులు దుర్వినియోగం అయినట్లు తెలిపారు. ఏపీఓ నీరజ, ఈసీ భారతి, స్టేట్ రీసోర్స్‌పర్సన్ వెంకటేష్‌నాయక్, టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.



ఊరంతా సంబరం

కణేకల్లు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని బీసీ కాలనీలో అనేక ఏళ్లుగా డ్రైనేజీ కాలువలు లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇటీవల అక్కడ డ్రైనేజీ కాలువలు నిర్మించింది. దీంతో స్థానికులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సంతోషం తాళలేక ఆ కాలనీ మహిళలు సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గత 30 ఏళ్లుగా తమ కాలనీలో డ్రైనేజీ కాలువలు లేక మురుగునీరంతా రోడ్లపైకి వచ్చేదని, దీంతో తీవ్ర ఇబ్బంది పడేవారమని, సమస్యను గుర్తించిన టీడీపీ నాయకుడు మారుతి, సర్పంచ్ లావణ్య డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేశారని తెలిపారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు.



శిథిలావస్థలో కల్వర్టు

బెళుగుప్ప, మార్చి 3(ఆంధ్రజ్యోతి): గంగవరం సమీపంలో రోడ్డుపై కల్వర్టు శిథిలావస్థకు చేరింది. వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. గంగవరం నుంచి కోనాపురం వెళ్లే రోడ్డుపై 2007లో ఈ కల్వర్టును కాంట్రాక్టర్లు సిమెంట్, కాంక్రీట్ కాకుండా నల్ల బండలు వేసి నిర్మించారు. ఆ కల్వర్టుపై ప్రతి రోజూ ఆర్టీసీ బస్సుతో పాటు ఆటోలు, ద్విచక్రవాహనాలు, రైతులు అరటి, టమోటా తదితర దిగుబడులు తరలించే వాహనాలు వెళుతుంటాయి. ప్రమాదం జరగక ముందే పునర్నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉరవకొండ ఆస్పత్రిని మోడల్‌గా చేస్తాం

● డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ అసిస్టెంట్ కమిషనర్ రమేష్ కిషోర్



వైద్యులతో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్యశాఖ బృందం సభ్యులు

ఉరవకొండ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ఉరవకొండ ఆస్పత్రిని మోడల్ ఆస్పత్రిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ అసిస్టెంట్ కమిషనర్ రమేష్ కిషోర్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బృందం సభ్యులు అయిన ఏపీ స్పాక్స్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న, బయోమెడికల్ ఇంజనీర్ సందీప్ కలిసి సోమవారం సందర్శించారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి అందుతున్న వైద్యసేవలపై రోగుల అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కృష్ణ బాబు ఆదేశాల మేరకు ఆస్పత్రిని సందర్శించినట్లు తెలిపారు. వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు, ఆధునిక వసతులతో కార్పొరేట్ ఆస్పత్రికి ధీటుగా వైద్యసేవలు అందించేందుకు ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న 50పడకల ఆసుపత్రిలో సౌకర్యాలు, ఇతర విషయాలను ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. వైద్యనిపుణుల కోసం అదనపు బిల్డింగ్‌లు అవసరమని గుర్తించామన్నారు. స్పెషలిస్టులను ఉరవకొండ ఆసుపత్రికి వచ్చేలా ప్రణాళికలు తయారుచేస్తామన్నారు. రెండు నెలల్లోపు ఆస్పత్రిని ఆధునీకరించి, మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ పాల్‌రవికుమార్, ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ వెంకటస్వామి చౌదరి, వైద్యులు గంగాధర్, కుముద, సాహితి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సమావేశానికి ఒకే ఒక్కడు

● 20మంది వార్డు సభ్యులకు గాను ఒక్కరు మాత్రమే హాజరు

● కోరం లేక సమావేశం వాయిదా

● ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఇదేనా?



సమావేశానికి హాజరైన వార్డు మెంబరు నాగభూషణం

యాడికి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను చర్చించి, పరిష్కరించడం కోసం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పంచాయతీ పాలకవర్గ సమావేశానికి 20మంది వార్డు మెంబర్లకుగాను ఒక్కరు మాత్రమే హాజరయ్యారు. అయితే కోరం లేకపోవడంతో సమావేశాన్ని ఈ నెల 5వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి అశ్వత్థమనాయుడు ప్రకటించారు. యాడికి గ్రామ పంచాయతీలో మొత్తం 20మంది వార్డు సభ్యులు ఉన్నారు. అందులో 19 మంది వైసీపీ మద్దతుదారులే. సర్పంచు అనూరాధ కూడా వైసీపీ మద్దతుతోనే గెలుపొందారు. కాగా ఆమె ఇటీవల తాడిపత్రిలో టీడీపీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డిని కలిశారు. దీనిపై వైసీపీకి చెందిన వార్డు సభ్యులు ఆగ్రహంతో ఉన్నారు. ఈ క్రమంలో సర్పంచు అధ్యక్షతన గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించగా ఎవరూ రాలేదు. నాగభూషణం అనే వార్డు సభ్యుడు మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ప్రకటించారు.

ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఇదేనా?

సోమవారం నిర్వహించాల్సిన గ్రామ పంచాయతీ సమావేశంలో వివిధ సమస్యలపై చర్చించాల్సి ఉంది. గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో తాగునీటి మోటార్ల రిపేర్లపై చర్చ, పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్ల ఏర్పాటు, వేసవిదృష్ట్యా నీటికొరత లేకుండా చూడడం తదితర అంశాలపై చర్చించాల్సి ఉంది. వార్డు సభ్యులు ఒక్కరు తప్ప మరెవరు హాజరుకాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేశారు. దీనిపై స్థానికుల నుంచి తీవ్రవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులకు ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈనెల 5న నిర్వహించే సమావేశానికైనా వార్డు సభ్యులు హాజరవుతారా, లేదా అని చర్చించుకుంటున్నారు.

అలసంద పంటకు నిప్పు

● రూ.2 లక్షల నష్టం



బూడిదైన పంటను చూపుతున్న రైతు ఎర్రిస్వామి

డీ.హీరేహాళ్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగలాపురం గ్రామంలో అలసంద పంట అగ్నికి ఆహుతైంది. గ్రామానికి చెందిన రైతు ఎర్రిస్వామి తన రెండు ఎకరాల పొలంలో అలసంద సాగు చేశాడు. ఆ పంటను కోత కోసి నూర్పుడి కోసం పొలంలోనే ఒక చోట కుప్పగా పేర్చారు. కాగా ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పంట కుప్పకు నిప్పు పెట్టారు. మంటలు చెలరేగడంతో గమనించిన సమీప పొలాల రైతులు వెంటనే వెళ్లి చూడగా.. పంట మొత్తం కాలిపోతోంది. మంటలను ఆర్పేందుకు ప్రయత్నించగా ఫలితం లేకపోయింది. పంట మొత్తం బూడిదైందని, రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు.

మామిడి తోట కంచెకు..

కళ్యాణదుర్గంరూరల్: మండలంలోని బట్టువానిపల్లిలో రైతు తిమ్మరాయుడుకు చెందిన మామిడితోట కంచెకు సోమవారం ఆకతాయిలు నిప్పుపెట్టారు. చుట్టుపక్కల పొలాల రైతులు గమనించి వెంటనే అగ్నిమాకప సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఆ సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి మంటల ను అదుపు చేశారు. అప్పటికే కంచె పూర్తిగా కాలిపోవడంతో పాటు ఐదు మామిడి చెట్లు దగ్ధమయ్యాయి. దాదాపు రూ. 1.50 లక్షలు నష్టం కలిగినట్లు బాధిత రైతు తెలిపాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గుత్తిరూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి) :మండలంలోని బసినేపల్లి గ్రామశివారులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయలయ్యాయి. గుంతకల్లుకు చెందిన జయరాజ్ బైక్‌పై పత్తికొండకు బయలుదేరారు. బసినేపల్లి గ్రామశివారులోకి రాగానే బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలోఅతడికి తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అసాంఘిక శక్తులపై నిఘా ఉంచాలి

బెళుగుప్ప, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అసాంఘిక శక్తులపై నిఘా వుంచి శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఎస్పీ ఏ శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఎస్‌ఐ శివతో మాట్లాడుతూ.. అసాంఘిక శక్తులపై నిఘా వుంచాలన్నారు. ప్రధానంగా సైబర్ నేరాలపై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు.

విద్యార్థులను కొట్టారంటూ ఆందోళన

కణేకల్లు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్‌స్కూల్‌లో చదివే విద్యార్థులను కరెస్పాండెంట్ కొట్టారని ఆ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. స్థానికంగా ఉన్న ఆ కరస్పాండెంట్ ఇంటి ముందు సోమవారం రాత్రి ఆందోళనకు దిగారు. షాహిల్ అనే విద్యార్థి నమాజ్ కోసం క్లాస్ టీచర్ అనుమతితో బయటికి వెళ్లి వచ్చాడు. సకాలంలో వచ్చినప్పటికీ నన్నడక్కుండా బయటకు ఎందుకువెళ్లావ్ అంటూ కరెస్పాండెంట్ కొట్టినట్లు ఆ విద్యార్థి తల్లి షబానా పేర్కొన్నారు. అలాగే వినయ్, దిలీప్, ధనుష్, షాహిద్, కలాం అనే విద్యార్థులను కూడా కరెస్పాండెంట్ కొట్టినట్లు ఆరోపించారు. తల్లిదండ్రులు కరెస్పాండెంట్ ఇంటి ముందు గొడవకు దిగడంతో స్థానికులు సర్దిచెప్పి పంపారు.

కంటి వైద్య శిబిరం

బొమ్మనహాళ్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవిందవాడ గ్రామంలో సోమవారం టీడీపీ నాయకులు సోమనాథ్ గౌడ్, రాతింటి వన్నూరుస్వామి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం జరిగింది. కడపకు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొని వివిధ గ్రామాల ప్రజలకు కంటి పరీక్షలు చేసి 41 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారికి పుష్పగిరి ఆసుపత్రికి ప్రత్యేక వాహనాల్లో తరలింపు ఏర్పాట్లు చేపట్టారు. నాయకులు బంగి లోకేష్, నటరాజ్, కురుబ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

గుత్తి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఇంటి, కొళాయి పన్నుల వసూళ్లకు సోమవారం మున్సిపల్ కమిషనర్ జబ్బర్‌మియా ఆధ్వర్యంలో సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పేరుకుపోయిన బకాయిలను ఇంటింటికి వెళ్లి వసూలు చేశారు. పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఆర్వో కమలాకర్, ఆర్‌ఐ షెక్షావలి, మేనేజరు రాంబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సమితి రాష్ట్ర మాజీ అధ్యక్షుడి మృతి



ఆంజనేయులు (ఫైల్)

ఉరవకొండ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన సత్యసాయి సేవా సమితి రాష్ట్ర మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. సెంట్రల్ కోఆర్డినేటర్ సభ్యుడిగా సుదీర్ఘకాలం పనిచేశారు. సత్యసాయి సేవా సమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సత్యసాయిబాబా పేరు మీద అనేక పుస్తకాలు రాసి ప్రచారకుడిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

ఘనంగా బొమ్మలింగేశ్వర స్వామి జాతర

● పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్



జాతరలో పాల్గొన్న అమిలినేని, వెంకటశివుడు యాదవ్ తదితరులు



కొలువుదీరిన వివిధ ప్రాంతాల దేవతామూర్తులు

కుందుర్పి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని బెస్తరపల్లి గ్రామంలో సోమవారం బొమ్మలింగేశ్వరస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయంలో స్వామికి యాదవ కులస్థులు ప్రత్యేక పూజలు చేశారు. కర్ణాటకతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని యాదవ కులస్థులు వారి ఇంటి దేవుళ్లను ఇక్కడికి తీసుకొచ్చి కొలువుదీర్చి విశేష పూజలు చేశారు. దాదాపుగా 50కి పైగా దేవుళ్ల ఒకే చోట ఆశీనులయ్యారు. ఈ జాతరలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివ యాదవ్ పాల్గొన్నారు. బొమ్మలింగేశ్వరస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదవ కులస్థులందరూ కలిసి ఐక్యంగా ఇంత పెద్దఎత్తున జాతర నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. బొమ్మలింగేశ్వరస్వామి ఆలయానికి ప్రహరీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వేలాదిగా వచ్చిన భక్తులకు స్థానిక పారిశ్రామికవేత్త కృష్ణమూర్తి అన్నదానం చేశారు.

పాల సేకరణ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు



పాలసేకరణ కేంద్రంలో శాంపిల్ సేకరిస్తున్న అధికారి రామచంద్ర

యాడికి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో పాలసేకరణ కేంద్రాలపై సోమవారం ఫుడ్‌సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. తూట్రాళ్లపల్లి, యాడికిలోని పాల సేకరణ కేంద్రాల్లో అధికారులు పాల శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఫుడ్‌సేఫ్టీ అధికారి రామచంద్ర మాట్లాడుతూ పాలు కల్తీ చేస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు పాల సేకరణ కేంద్రాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. పాలసేకరణ కేంద్రాల్లో సేకరించిన శాంపిల్స్‌ను పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని ల్యాబ్‌లకు పంపించనున్నట్లు తెలిపారు. ల్యాబ్‌ల నుంచి నివేదికలు వచ్చిన తర్వాత వాటి ఆధారంగా పాల కల్తీ జరుగుతున్నట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కిరాణా దుకాణాలు, బేకరీలు, ఇతర ఆహారపదార్థాలు విక్రయించే దుకాణాల యజమానులు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కలిగి ఉండాలని ఆయన తెలిపారు.

బోరు బావుల తవ్వకాన్ని అడ్డుకుంటాం

పుట్లూరు, మార్చి3(ఆంధ్రజ్యోతి): మండలంలోని శనగలగూడూరు గ్రామంలో ఓఎన్‌జీసీ కంపెనీ ప్రతినిధులు అనుమతి లేకుండా గ్యాస్, ఖనిజనిక్షేపాల కోసం బోరు బావులు తవ్వుతున్నారని సోమవారం ఆ గ్రామస్థులు అనంతపురంలోని కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. బోర్ల తవ్వకాలను అడ్డుకుంటామని తెలిపారు. తవ్వకాల వలన గ్రామంలో భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందన్నారు.

అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో ప్రతిభ



ప్రశంసాపత్రాలను చూపుతున్న విద్యార్థులు

తాడిపత్రి, మార్చి3 (ఆంధ్రజ్యోతి): చెన్నైలోని క్రిసెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో గతనెల 2వ తేదీ జరిగిన 9వ అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో తాడిపత్రికి చెందిన ప్రణవ్ అబాకస్ విద్యార్థులు ప్రతిభచూపినట్లు నిర్వాహకుడు రవిశంకర్‌రెడ్డి తెలిపారు. మొత్తం 45మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సోమవారం స్థానిక అబాకస్ సెంటర్‌లో బహుమతుల ప్రదానం జరిగింది. ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రథం తయారీకి విరాళాల వెల్లువ

కూడేరు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జోడులింగాల సంగమేశ్వరస్వామి నూతన రథం తయారీకి సోమవారం పలువురు విరాళాలు అంద జేశారు. స్థానికులే అయిన రామదుర్గం కిష్టప్ప రూ. 50,116, కుమ్మర ఓబులప్ప రూ.50.116, సుధాకర్ నాయుడు రూ.25,116. చెట్వాజీరావు రూ.25.116, తలుపూరు శ్రీరామిరెడ్డి రూ.10,116, కటిక భూషప్ప రూ.10.116, మద్దినేని శంకరయ్య రూ.5000, సింగంపల్లి నారాయణస్వామి రూ.5000 చొప్పున నూతన రథం అభివృద్ధి కమిటీ సభ్యుడు కుసాల నాగరాజు, దేవాదాయ అధికారులకు అందజేశారు.

ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి..

యాడికి: మండలకేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో గల ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి సోమవారం పలువురు 1.5 లక్షల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా కమిటీ సభ్యులు ప్రహరీ, మరుగుదొడ్డి, గోపురపుశాల, బండ్లపరుపు తదితర పనులను రూ.7లక్షల వ్యయంతో చేపడుతున్నారు. వీటికి స్థానికులైన పల్లా కృష్ణమూర్తి కుమారుడు పల్లా పరమేశ్ లక్ష రూపాయలను, ఎల్లప్ప పెద్ద నారాయణ రూ.50వేలను ఆలయ అర్చకుడు జయుడుకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసయాదవ్, ఓబులేసు, నరసింహులు, ఆదిశేషు, శ్రీరాములు, చంద్రహాస్‌రెడ్డి, ఓబులరాజు, రాజేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

అండర్-16 చెస్ విజేత బాలాజీ



బాలాజీని అభినందిస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్, మార్చి3(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ అండర్-16 విజేతగా పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి బాలాజీ నిలిచాడు. కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో ఆదివారం జరిగిన ఈ చెస్ టోర్నమెంట్‌లో బాలాజీ పాల్గొన్నాడు. ఫైనల్ పోటీలో 6/6పాయింట్లు సాధించి టోర్నీ విజేతగా నిలిచాడు. బాలాజీకి పాఠశాల యాజమాన్యం, కోచ్‌లు సోమవారం అభినందనలు తెలిపారు.

అధికారుల హాజరు అంతంతే..

శెట్టూరు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కార నిమిత్తం ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, అటవీశాఖ అధికారి, వైద్య ఆరోగ్య శాఖ పీహెచ్‌ఎన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్, ఏపీఎం మాత్రమే హాజరయ్యారు. మిగిలిన శాఖల అధికారులు డుమ్మాకొట్టారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలు చాలా మంది అధికారులు అందుబాటులో లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగి వెళ్లారు. జిల్లా అధికారులు స్పందించి అన్ని శాఖల అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరారు.

సీపీఐలోకి పలువురి చేరిక

గుంతకల్లుటౌన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బీటీ పక్కీరప్ప భవనంలో సోమవారం సీపీఎం, వైసీపీ నుంచి పలువురు సీపీఐలోకి చేరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, పట్టణ కార్యదర్శి గోపినాథ్ ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు దాసరి శ్రీనివాసులు, నాగార్జున, వైసీపీ నుంచి మధుతో పాటు మరో 30 మంది చేరారు. వీరికి సీపీఐ నాయకులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సీపీఐ మండల కార్యదర్శి రాము, నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పానకాల ఊరేగింపు

రాయదుర్గంరూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని 74 ఉడేగోళంలో మద్దానేశ్వరస్వామి పశువుల జాతర సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీ కి చెందిన వాల్మీకులు సోమవారం పానకాల ఊరేగింపును భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వాల్మీకులు ఈ జాతరలో స్వామివారికి పానకాలు సమర్పించడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆనవాయితీ. ఈ మేరకు వారు పెద్దఎత్తున ఎడ్లబండ్లల్లో పానకాలను పెట్టుకుని ఊరేగింగా వచ్చారు. మహిళలు కలశాలు చేతపట్టి ఊరేగింపులో పాల్గొన్నారు. తర్వాత పానకాల్ని ఆలయంలో సమర్పించి స్వామికి పూజలు చేశారు. నియోజకవర్గ వాల్మీకి సంఘం అధ్యక్షుడు బండి క్రిష్టప్ప, భక్తులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

ఉరవకొండ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాకెట్ల గ్రామంలో సోమవారం పశువైద్యులు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమాన్ని ఆ శాఖ డీడీ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే 4నెలల నుంచి 8నెలలోపు వయసున్న దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు చెప్పారు.